ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 16 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 25 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు : కేటీఆర్



● 2లో

## ఆగస్టు 15లోగా రుణమాఫీ!

**వచ్చే పంట నుంచి రూ.500 బోనస్**
**బిడ్డ కోసం బిజేపీకి భారత రాష్ట్ర సమితి తాకట్టు**
**ఐదు లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుపునకు**
**ప్రధాని మోదీ నుంచి సుపారీ తీసుకున్న కేసీఆర్**
**మహబూబ్‌నగర్, చేవెళ్ల, మల్కాజిగిరి, జహీరాబాద్,**
**భువనగిరిల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్ర**
**14 స్థానాల్లో గెలిస్తే ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి**
**ఎస్సీ వర్గీకరణ పోరులో మంద కృష్ణకు మద్దతు తెలిపాం**
**మేం వచ్చాక వర్గీకరణపై సుప్రీంలో కేసు వాదిస్తున్నాం**
**మాదిగల ఏబీసీడీ వర్గీకరణ బాధ్యత కాంగ్రెస్ తీసుకుంది**
**రాష్ట్రాన్ని చక్కదిద్దేందుకు 18 గంటలు పని చేస్తున్నాం**
**నారాయణపేట జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):**
ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్రంలోని 68 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేకపోయామని, ఆగస్టు 15వ తేదీలోపు వారందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం వచ్చే పంట నుంచి రూ.500 బోనస్ ఇచ్చి పండిన చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతర సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎసపై నిప్పులు

మిగతా 2లో..

### చిన్నస్వామి స్టేడియంలో

## పరుగుల తుఫాన్

ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్
బెంగలూరుపై విజయంతో హ్యాట్రిక్
చిన్నస్వామిలో పరుగుల వరద
ఐపీఎల్‌లో హైదరాబాద్ రికార్డు స్కోరు
ఉత్కంఠ పోరులో సన్‌రైజర్స్‌దే పైచేయి
హెడ్ మెరుపు సెంచరీ
భయపెట్టిన కార్తీక్

● 2లో





## మెతుకుసీమలో నేడు కేసీఆర్ సభ

మెదక్, జహీరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్లలో ఎన్నికల శంఖారావం
సుల్తాన్‌పూర్ వేదికగా ప్రజాఆశీర్వాద సభ గులాబీదళంలో కదనోత్సాహం
సంగారెడ్డి జిల్లాలో నేడు కేసీఆర్ సభ
లక్షల మందితో సుల్తాన్‌పూర్‌లో బహిరంగ సభ



**సంగారెడ్డి, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు ఉమ్మడి మెదక్ జిల్లాలో మంగళవారం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. సుల్తాన్‌పూర్‌లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు లక్షమందికిపైగా ప్రజలు హాజరవుతారన్న అంచనాతో బీఆర్ఎస్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. మెదక్, జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి జనసమీకరణపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు.
సభ నిర్వహించనున్న స్థలాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సోమవారం పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌తో కలిసి పరిశీలించారు. సభ ఏర్పాట్లపై వారికి పలు సూచనలు చేశారు. అనంతరం చింతా ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. బహిరంగసభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు వస్తున్న కేసీఆర్‌కు ఘన స్వాగతం

మిగతా 2లో..

### ఇప్పటికే 2.69 లక్షల టన్నుల

## ధాన్యం కొన్నాం

**మార్చి 23నే కొనుగోళ్లు ప్రారంభించాం**
**చివరి గింజ వరకూ కొంటాం**
**రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దు**
**బీజేపీ, బీఆర్ఎస్‌లవి తప్పుడు ఆరోపణలు**
**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**





**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):**
ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 23 నుంచే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 2,69,699 మెట్రిక్ టన్నుల

మిగతా 2లో..

### దానం నాగేందర్‌కు హైకోర్టు

## నోటీసులు

**స్పీకర్ కార్యాలయం, న్యాయశాఖ**
**కార్యదర్శి, కేంద్ర ఎన్నికల సంఘానికీ జారీ**
**అనర్హత వేటు వేయాలంటూ దాఖలు చేసిన**
**బీఆర్ఎస్ పిటిషన్‌పై వాదనలు**
**ప్రతివాదులకు నోటీసులిచ్చిన హైకోర్టు**
**సభాపతికి విడిగా నోటీసులిచ్చేందుకు నో**



## పట్టుబడుతున్న నోట్ల కట్టలు

### దేశవ్యాప్తంగా రూ.4650 కోట్లు స్వాధీనం

**అక్రమ సొత్తు లెక్క తేలుతోంది**
**తొలి పోలింగ్‌కు ముందే ఈసీ ప్రతాపం**
**రూ.395 కోట్ల నగదు**
**రూ.562 కోట్లు బంగారం**
**రూ.489 కోట్లు మద్యం**
**రూ,2600 కోట్లు డ్రగ్స్**
**సగటున రోజుకు రూ.100 కోట్లు పట్టివేత**

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):**
సార్వత్రిక ఎన్నికల్లో తొలి దశ పోలింగ్‌కు ముందే కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రతాపాన్ని ప్రదర్శించింది. రూ. 4650 కోట్ల నగదు, నగలు, మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం తెలిపింది.



ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకున్న నగదులో ఏపీ అగ్రస్థానంలోనూ, తెలంగాణ తరువాత స్థానంలో ఉన్నాయి. ఏపీలో రూ.125 కోట్లు, తెలంగాణలో రూ.121 కోట్లు అక్రమ నగదు లభించింది. సోమవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం, 2019తో పోల్చితే ఈ ఎన్నికల ఆరంభంలోనే అత్యధిక సొమ్మును స్వాధీనం చేసుకునట్టు వెల్లడించింది. లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఈ స్థాయిలోనే ఇంత పెద్ద మొత్తంలో అక్రమ సొమ్మును స్వాధీనం చేసుకోలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. . రోజుకు సగటున రూ.100 కోట్లు దొరికింది.

మిగతా 2లో..

## కవిత కేసులో మరో పరిణామం



ఢిల్లీ : మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత మరింత చిక్కుల్లో చిక్కుకున్నారు. ఆమె కష్టాలు మరింత పెరిగాయి. ఇదివరకు ఆమెకు విధించిన జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం పొడిగించింది. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడిన ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు కవిత. ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగుతున్నారు. తీహార్ జైలులో ఉంటూ ఈడీ విచారణను

మిగతా 4లో..

# ఆగస్టు 15లోగా రుణమాఫీ!

చెరిగారు. "తన బిడ్డ బెయిల్ కోసం మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎసను బీజేపీకి తాకట్టు పెట్టారు. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం మోదీతో చీకటి ఒప్పందం చేసుకొని సుపారీ తీసుకున్నారు. మహబూబ్‌నగర్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి, జహీరాబాద్, భువనగిరి లోక్‌సభ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారు. అందుకే.. ఆయా నియోజకవర్గాల పరిధిలో మాజీ ఎమ్మెల్యేలు ఎవరూ గ్రామాలకు వెళ్లి బీఆర్ఎసకు ఓటు వేయాలని కూడా అడగడం లేదు" అని వివరించారు. బీఆర్ఎసను బీజేపీకి తాకట్టు పెట్టడం ద్వారా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల దగ్గర ఉంచారని మండిపడ్డారు. బిడ్డ లగ్గం ఉన్నా కూడా వదలకుండా తనను, ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను జైల్లో పెట్టినప్పుడు కేసీఆర్‌కు బాధ కలగలేదని, కానీ, తన బిడ్డను జైల్లో పెట్టగానే తెలంగాణ ఆత్మగౌరవాన్ని కేసీఆర్ తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా గద్వాల వంటి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి బీజేపీ సహకరించిందని, ఇప్పుడు బీజేపీ గెలవడానికి బీఆర్ఎస్ సహకరిస్తోందని ఆరోపించారు. "సామాజిక న్యాయం కాంగ్రెసతోనే సాధ్యం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా సామాజికవర్గ కూర్పు ఆధారంగా టికెట్లు ఇచ్చాం. బీసీ బిడ్డ నీలం మధుకు కాంగ్రెస్ మెదక్ టికెట్ ఇస్తే.. కేసీఆర్ వెంకట్రామి రెడ్డికి ఇచ్చారు. ఇదే ఆ పార్టీ విధానం. 119 నియోజక వర్గాల్లో 10 శాతం ఉన్న ముదిరాజ్ బిడ్డలను బీఆర్ఎస్ పట్టించుకోలేదు. మేం టికెట్ ఇచ్చి మరీ మక్తల్ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరిని గెలిపించుకున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 14 పార్లమెంట్ స్థానాల్లో గెలిస్తే ముదిరాజ్ బిడ్డను ఆగస్టు 15లోపు మంత్రిని చేస్తాను" అని హామీ ఇచ్చారు. బీసీ ఏలో ఉన్న ముదిరాజ్‌లను ప్రత్యేక పరిస్థితుల్లో బీసీ డీలోకి మార్చారని, ఆ కేసు సుప్రీం కోర్టులో ఉందని, పదేళ్లుగా ఆ కేసులో కేసీఆర్ సర్కారు వాదనలు వినిపించలేదని తప్పుబట్టారు. "మాదిగల ఏబీసీడీ వర్గీకరణను పదేళ్లు కేసీఆర్ పట్టించుకోలేదు. మేం అధికారం చేపట్టిన తర్వాత మంత్రి రాజనర్సింహతోపాటు ఎనిమిది మంది ఎమ్మెల్యేలను పంపించి సుప్రీంలో కేసు వాదిస్తున్నాం. వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణకు పలుమార్లు మద్దతు తెలిపాం. అసెంబ్లీలో గళం విప్పి మార్షల్స్‌తో గెంటేయించుకున్నాం" అని గుర్తు చేశారు. దళిత నాయకులు సిరిసిల్ల రాజయ్య, సంపత్‌కుమార్, పాల్వాయి రజిని, ప్రీతంకుమార్‌కు పదవులు ఇచ్చామని, సర్వే సత్యనారాయణ కుమార్తె, దళిత ఐఏఎస్ సంగీతను తన పేషీలో నియమించుకున్నామని చెప్పారు. కురుమ బిడ్డకు సీటు ఇస్తే డీకే అరుణ అల్లుడి కోసం ఆమెను ఓడించారని, వారికి అన్యాయం జరిగిందని గుర్తించి అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ ఇచ్చామని వివరించారు.

నన్నెందుకు ఓడించాలి!?

అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ సహచర మంత్రులతో కలిసి సెలవు కూడా తీసుకోకుండా రోజుకు 18 గంటలపాటు పని చేస్తున్నామని, పదేళ్లలో చేసిన వందేళ్ల విధ్వంసాన్ని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. "మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇచ్చాం. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. పేదలకు 200 యూనిట్లలోపు ఉచితంగా కరెంటు ఇస్తున్నాం. నియోజక వర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు మంజూరు చేశాం. 60 ఏళ్లుగా పోరాడుతున్న బీసీ గణనకు అనుకూలంగా అసెంబ్లీలో బిల్లు పాస్ చేశాం. 126 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఇందుకేనా రేవంత్ రెడ్డిని ఓడగొట్టాలని, ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తున్నారు!?" అని బీజేపీ, బీఆర్ఎసలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వంద రోజులుగా అధికారంలో ఉన్న తనను గద్దె దించాలని అంటున్న బీఆర్ఎస్ నేతలు.. పదేళ్లుగా ప్రధానిగా ఉన్న మోదీని గద్దె దించాలని ఎందుకు కోరడం లేదని నిలదీశారు. "పాలమూరు బిడ్డగా ముఖ్యమంత్రిగా పని చేసే హక్కు నాకు లేదా!? దొరలే ఎప్పుడూ సీఎం కావాలా!? వారు కాకపోతే వారి కొడుకులే కావాలా!?" అని ప్రశ్నించారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పాలమూరు ప్రజలకు అందకుండా ఎమ్మెల్సీ కోడ్‌తో బీజేపీ కుట్ర పన్నిందని విమర్శించారు. కోడ్ ముగిసిన వెంటనే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను పాలమూరులో కూడా అమలు చేస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని, కాంగ్రెస్ కార్యకర్తలు ఏమాత్రం ఏమరపాటుగా ఉండొద్దని, కుట్రలు చేస్తున్న వారిని అడ్డుకొని, ప్రతి బూత్, గ్రామంలో మెజారిటీ తెచ్చేందుకు కష్టపడితే ఆ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత పార్టీ తీసుకుంటుందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసి సంక్షేమ పథకాలను కార్యకర్తల చేతులమీదుగానే అందజేస్తామన్నారు. ఉమ్మడి పాలమూరులో రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సభలో ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, పర్ణికారెడ్డి, శంకర్, వాకిటి శ్రీహరి, యెన్నం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పాల్గొన్నారు.

వాకిటి శ్రీహరికి మంత్రి పదవి!?

సీఎం రేవంత్ వ్యాఖ్యలతో ఊహాగానాలు
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రి పదవి వరించనుందా!? కాంగ్రెస్ జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య ఆయన గురించేనా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి కాంగ్రెస్ పార్టీ వర్గాలు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 14 స్థానాలు ఇస్తే ముదిరాజ్ బిడ్డకు ఆగస్టు 15లోపు మంత్రి పదవి ఇస్తానని సీఎం రేవంత్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఏకైక ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాత్రమే. దీనికితోడు, మంత్రివర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఉంటుందని అంతా భావిస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో మంత్రివర్గ విస్తరణ చేయలేదు. రేవంత్ రెడ్డితోపాటు 11 మంది మంత్రులు మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రివర్గంలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే మంత్రివర్గ విస్తరణలో వాకిటికి అవకాశం ఉంటుందంటూ ఊహాగానాలు చెలరేగుతున్నాయి.

## చిన్నస్వామి స్టేడియంలో

# పరుగుల తుఫాన్

బెంగళూరు: బంతి దొరికితే బౌండరీ లైన్ అవతలకు బాదుదామన్నంత కసిమీద ఉన్న బ్యాటర్లకు పసలేని బౌలర్లు తగిలితే ఎలా ఉంటుంది..? అదీ 'చిన్నస్వామి' వంటి బ్యాటింగ్ పిచ్‌లో అయితే ఇంకేమైనా ఉందా..? ఆ విధ్వంసానికి పాత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోతాయి. బెంగళూరులో సోమవారం రాత్రి బౌలర్ల పరిస్థితి అదే అయింది. ఒకరిని మించి ఒకరు ప్రత్యర్థి జట్ల బౌలర్లపై బ్యాటర్లలా కాదు ఆకలిగొన్న మృగాల్లా విరుచుకుపడటంతో చిన్నస్వామిలో భారీ స్కోర్లు నమోదయ్యాయి. సన్‌రైజర్స్ తరఫున ట్రావిస్ హెడ్.. 39 బంతుల్లోనే తుఫాను వేగంతో సెంచరీ చేస్తే హెన్రిచ్ క్లాసెన్ పిడుగులా పడ్డాడు. దీంతో ఈ సీజన్‌లో హైదరాబాద్ రెండోసారి రికార్డు స్కోరు(287/3) నమోదుచేస్తే బౌలింగ్‌లో పస లేకున్నా బెంగళూరు బ్యాట్‌తో ధాటిగానే బదులిచ్చింది. డుప్లెసిస్, కోహ్లీ బాదుడుకు శ్రీకారం చుడితే లేటు వయసులో దినేశ్ కార్తీక్ నభూతో నభవిష్యత్ అన్న రేంజ్‌లో పోరాడాడు. ఫలితం హైదరాబాద్‌కు అనుకూలంగా వచ్చినా బౌలర్లు బాధితులుగా మారిన ఈ మ్యాచ్‌లో ప్రేక్షకులు సిక్సర్లు (38), ఫోర్ల (43) హోరువానలో తడిసి ముద్దయ్యారు. టీ20 ప్రపంచ చరిత్రలో ఇరు జట్లూ కలిపి 549 పరుగులు నమోదుచేయడం విశేషం.

ఐపీఎల్‌లో ఇదివరకే ఉప్పల్‌లో ఈ లీగ్‌లో అత్యధిక స్కోరు నమోదుచేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మరోసారి రెచ్చిపోయింది. మూడు వారాల వ్యవధిలో తన రికార్డు (277)ను తానే అధిగమిస్తూ అత్యధిక స్కోరు (287/3)ను సాధించింది. బెంగళూరుతో చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ చాలెంజర్స్ హైదరాబాద్ (ఆర్సీబీ)తో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్.. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసింది.

ట్రావిస్ హెడ్ (41 బంతుల్లో 102, 9 ఫోర్లు, 8 సిక్సర్లు), హెన్రిచ్ క్లాసెన్ (31 బంతుల్లో 67, 2 ఫోర్లు, 7 సిక్సర్లు) దంచికొట్టారు. అనంతరం ఛేదనలో ఆర్సీబీ కూడా ఎక్కడా తగ్గలేదు. 20 ఓవర్లలో ఆ జట్టు 7 వికెట్ల నష్టానికి 262 పరుగులు చేసి విజయానికి 25 పరుగుల దూరంలో నిలిచింది. దినేశ్ కార్తీక్ (35 బంతుల్లో 83, 5 ఫోర్లు, 7 సిక్సర్లు), డుప్లెసిస్ (28 బంతుల్లో 62, 7 ఫోర్లు, 4 సిక్సర్లు), విరాట్ కోహ్లీ (20 బంతుల్లో 42, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) పోరాడారు. హెడ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు' దక్కింది.

మోన్‌స్టర్ క్లాసెన్
'మాలో నుంచి ఎవడన్న బయటకు పోయిండనుకో. బిక్షు యాదవ్ వస్తాడు. ఆయన వచ్చాక బాల్‌తో కాదు. మీతో ఆడుకుంటడు' అంటూ క్లాసెన్ గురించి ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ సై సినిమాలో వైరల్ చేస్తున్న డైలాగ్ క్లాసెన్ చెవిన పడిందో ఏమో గానీ హెడ్ ఔట్ అవడంతోనే చిన్నస్వామిలో క్లాసెన్ షో మొదలైంది. దీంతో తీవ్ర ఆకలి మీదున్న పులికి జింకల మంద దొరికినట్టుగా అయింది ఆర్సీబీ బౌలర్ల పరిస్థితి. క్రీజులోకి వచ్చేప్పుడే 'మినిమం సిక్స్' అని మైండ్‌లో ఫిక్స్ అయ్యాడేమో ఏమో గానీ క్లాసెన్.. సిక్సర్ తప్ప సింగిల్స్ జోలికి వెళ్లలేదు.

అతడు 67 పరుగులు చేస్తే అందులో 42 పరుగులు సిక్సర్ల రూపంలో వచ్చినవే. క్లాసెన్ బాదుడుకు భయపడి 14వ ఓవర్ వేసిన మహిపాల్ లోమ్రర్.. నాలుగు వైడ్‌లు వేసి 'హమ్మయ్యా నా ఓవర్ అయిపోయింది' అనుకున్నాడు. ఆ తర్వాత బాధితులు విజయ్‌కుమార్, ఫెర్గూసన్. ఈ విధ్వంసంతో హైదరాబాద్ స్కోరు 15 ఓవర్లకే 200 దాటింది. ఫెర్గూసన్ 17వ ఓవర్లో క్లాసెన్ కొట్టిన 106 మీటర్ల సిక్సర్ మ్యాచ్‌కే హైలైట్. ఇదే ఓవర్లో క్లాసెన్.. వైశాక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో ఆర్సీబీ ఊపిరి పీల్చుకుంది. హెడ్, క్లాసెన్‌లు డగౌట్‌లో ఉన్నా జమ్మూ కుర్రాడు అబ్దుల్ సమద్‌తో కలిసి మార్క్మ్ సన్‌రైజర్స్‌కు రికార్డు స్కోరును కట్టబెట్టాడు. టాప్లీ 19వ ఓవర్లో సమద్.. 4,4,6,6,4తో రెచ్చిపోతే ఆఖరి ఓవర్లో మార్క్మ్ 4,6తో హైదరాబాద్.. ఈ సీజన్‌లో తమ రికార్డు (277)ను తామే బద్దలుకొట్టింది.

డుప్లెసిస్, కోహ్లీ తప్ప..

రికార్డు ఛేదనను బెంగళూరు ధాటిగానే ఆరంభించింది. 6 ఓవర్లకే ఆ జట్టు వికెట్లేమీ నష్టపోకుండా 79 పరుగులు చేసింది. కోహ్లీ, డుప్లెసిస్‌లు పవర్ ప్లేలో తమదైన షాట్లతో పవర్ చూపించారు. భువనేశ్వర్, షాబాజ్, నటరాజన్ బౌలింగ్‌లో ఈ ఇద్దరూ చూడచక్కని షాట్లతో అలరించారు. కానీ హెడ్ స్థానంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన మయాంక్ మార్కండే.. 7వ ఓవర్లో రెండో బంతికి కోహ్లీని క్లీన్‌బౌల్డ్ చేసి ఆర్సీబీ పతనానికి కొబ్బరికాయ కొట్టాడు.

ఖతం.. కోహ్లీ పెవిలియన్ చేరగానే ఆర్సీబీ తర్వాతి బ్యాటర్లు అలా వచ్చి ఇలా వెళ్లారు. విల్ జాక్స్ (7) రనౌట్ కాగా రజత్ పాటిదార్ (9) మయాంక్ బౌలింగ్‌లో నితీశ్ రెడ్డికి క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత కమిన్స్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి బెంగళూరు బెంగను మరింత పెంచాడు. 23 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తిచేసుకున్న డుప్లెసిస్.. పదో ఓవర్ మూడో బంతికి క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరగగా ఆఖరి బంతికి సౌరవ్ చౌహన్ (0) వికెట్ల ముందు దొరికిపోయాడు.

హెడ్.. దిమ్మ తిరిగేలా!
సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ గురించి స్థూలంగా చెప్పాలంటే ఆర్సీబీ బౌలర్లను ట్రావిస్ హెడ్ ఊచకోత కోస్తే.. హెన్రిచ్ క్లాసెన్ ఉప్పెనలా విరుచుకుపడగా.. మేమేమైనా తక్కువ తిన్నామా అంటూ సమద్(37 నాటౌట్), మార్క్మ్(32 నాటౌట్)లు ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. టాస్ గెలిచాక బెంగళూరు కెప్టెన్ డుప్లెసిస్ హైదరాబాద్‌కు బ్యాటింగ్‌కు అప్పగించాడు. కానీ అతడు ఎంత పెద్ద తప్పు చేశాడో తెలియడానికి పెద్దగా టైమ్ పట్టలేదు. రెండో ఓవర్ నుంచే హెడ్ ఆర్సీబీ బౌలర్లను వెంటాడాడు. టాప్లీ రెండో ఓవర్‌లోనే 4,6తో బాదుడుకు శ్రీకారం చుట్టాడు.

సిరాజ్ స్థానంలో వచ్చిన ఫెర్గూసన్ వేసిన 5వ ఓవర్లో రెండు సిక్సర్లు ఓ ఫోర్‌తో 18 పరుగులు రాబట్టి యశ్ దయాల్ మరుసటి ఓవర్లో 6, 6, 4తో 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. ఆ తర్వాత బలైంది విల్ జాక్స్. 8వ ఓవర్లో తొలి బంతికి అభిషేక్ శర్మ (22 బంతుల్లో 34, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) నిష్క్రమించడంతో 8 ఓవర్లలోనే 108 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వన్ డౌన్‌లో క్లాసెన్ రాకతో సన్‌రైజర్స్ స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. అప్పటికే 70లలోకి వచ్చిన హెడ్‌కు క్లాసెన్ అగ్నికి వాయువు తోడైనట్టు అయ్యాడు. విజయ్‌కుమార్ వైశాఖ్ 12వ ఓవర్లో హెడ్.. 3 బౌండరీలు బాది 39 బంతుల్లోనే శతకాన్ని పూర్తిచేశాడు. 12 ఓవర్లకే సన్‌రైజర్స్ 150 పరుగుల మార్కు దాటింది.

భయపెట్టిన కార్తీక్
122 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన బెంగళూరు 262 దాకా వచ్చిందంటే అది దినేశ్ కార్తీక్ చలవే. గెలుపుపై ఆశలే లేని స్థితి నుంచి గెలుస్తామేమో అన్నట్టుగా కార్తీక్ విధ్వంసం సాగింది. లోమ్రర్ (19)తో కలిసి ఆరో వికెట్‌కు 59 పరుగులు జోడించిన కార్తీక్.. అనూజ్ రావత్ (25 నాటౌట్)తో ఏడో వికెట్‌కు 63 రన్స్ జతచేశాడు. బౌలర్ ఎవరన్నదీ లెక్కచేయకుండా బంతిని స్టాండ్స్‌లోకి పంపడమే తన డ్యూటీ అన్నట్టుగా కార్తీక్ వీరవిహారం చేశాడు. 23 బంతుల్లోనే 50 పూర్తిచేసిన కార్తీక్.. ఆ తర్వాత అదే జోరు కొనసాగించాడు. ఎట్టకేలకు నటరాజన్ 19వ ఓవర్లో ఐదో బంతికి క్లాసెన్ క్యాచ్ పట్టడంతో కార్తీక్ చిరస్మరణీయ ఇన్నింగ్స్ ముగిసింది. అనూజ్ ఆఖరి ఓవర్లో 18 పరుగులు రాబట్టడంతో ఆర్సీబీ విజయానికి 25 పరుగుల దూరంలో ఆగిపోయింది.

4 హైదరాబాద్‌తో మ్యాచ్‌లో నలుగురు బెంగళూరు బౌలర్లు..రికీ టోప్లె(68), యశ్ దయాల్(51), ఫెర్గ్గసన్(52), జయ్‌కుమార్(64) 50కి పైగా పరుగులు ఇచ్చారు. ఐపీఎల్ చరిత్రలో ఇది తొలిసారి.

2 ఐపీఎల్ అత్యధిక టీమ్ స్కోరు నమోదు చేయడం హైదరాబాద్‌కు ఈ సీజన్‌లో ఇది రెండో సారి. ముంబైపై 277/3 తొలి అత్యధిక స్కోరు సాధించింది. .

బ్యాటర్ల ఆధిపత్యం చెలరేగిన ఈ మ్యాచ్‌లో ఏ ఒక్క బౌలర్ కూడా 10 కంటే తక్కువ ఎకానమీ నమోదుచేయలేదు. రీస్ టాప్లీ 4 ఓవర్లలో 68 పరుగులు సమర్పించుకోగా భువీ 4 ఓవర్లలో 60 పరుగులిచ్చాడు.

హైదరాబాద్ 287/3
బెంగళూరు 262/7
ఫోర్లు: 43, సిక్స్‌లు: 38
సంక్షిప్త స్కోర్లు
హైదరాబాద్ : 20 ఓవర్లలో 287/3 (హెడ్ 102, క్లాసెన్ 67, ఫెర్గూసన్ 2/52, టాప్లీ 1/68)
బెంగళూరు : 20 ఓవర్లలో 262/7 (కార్తీక్ 83, డుప్లెసిస్ 62, కమిన్స్ 3/43, మార్కండె 2/46)

# పట్టుబడుతున్న నోట్ల కట్టలు

దేశంలోనే నగదు స్వాధీనంలో ఏపీ టాప్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వాదీనం చేసుకున్న రూ.125.97 కోట్లలో రూ.32.15 కోట్ల నగదు, రూ.19.72 కోట్ల విలువైన లిక్కరు, రూ4.06 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.57.14 కోట్ల విలువైన ప్రెషస్ మెటల్స్, రూ.12.89 కోట్ల విలువైన ఫ్రీబీస్/ఇతర వస్తులను రాష్ట్రంలో స్వాదీనం చేసుకున్నారు. . రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలో జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్సీలు, 20 కి పైగా ఎన్ ఫోర్స్ మెంట్ ఏజన్సీలతో తరచుగా సమీక్షలు,సమావేశాలు నిర్వహించడంతో ఇది సాధ్యమైంది. అదే విదంగా రాష్ట్ర వ్యాప్తంగాచెక్ పోస్టులు, అంతర్ రాష్ట్ర చెక్ పోస్టుల్లో పటిష్టమై నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

ఈసీ రికవరీ చేస్తున్న నగదు, మద్యం, మాదక ద్రవ్యాలలో సింహభాగం 45 శాతం వాటా డ్రగ్స్ కే ఉందని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇప్పటి వరకు రూ.395.39 కోట్ల నగదు స్వాధీనం చేసుకోగా మద్యం రూపంలో రూ.489.31 కోట్ల విలువ చేసే 35.82 కోట్ల లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బంగారం, ఇతర విలువైన లోహాల రూపంలో రూ.562.10 కోట్లు రికవరీ చేయగా రూ.2068.85 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. టీవీలు, ఫ్రిడ్జిలు మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.

టాప్ లో రాజస్థాన్, గుజరాత్ టాప్:

దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో అత్యధికంగా రాజస్థాన్ నుంచి రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ పేర్కొంది. ఆ తర్వాతి స్థానంలో రూ. 605 కోట్లతో గుజరాత్ ద్వితీయ స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. తెలంగాణలో నగదు రూ.49,1818260 నగదు, రూ.19.2125880 విలువ గల 68,5838.52 లీటర్ల మద్యం, రూ.22,7139650 విలువైన డ్రగ్స్, రూ.30,741334 బంగారం, ఇతర విలువైన లోహాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. కాగా ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప్ ప్రాంతాలు నిలిచాయి.

# మెతుకుసీమలో నేడు కేసీఆర్ సభ

పలుకుతామని చెప్పారు. సభలో హరీశ్‌రావుతోపాటు మెదక్, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థులు వెంకట్రామిరెడ్డి, గాలి అనిల్‌కుమార్, పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా జనసమీకరణ
సుల్తాన్‌పూర్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేసీఆర్ ప్రసంగించనున్న నేపథ్యంలో భారీ వేదికను తీర్చిదిద్దారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ ప్రారంభం కానున్నది. కేసీఆర్ హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో పటాన్‌చెరు, సంగారెడ్డి మీదుగా సుల్తాన్‌పూర్ చేరుకుంటారు.

కేసీఆర్‌కు స్వాగతం పలుకుతూ ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి, గులాబీ జెండాలతో అలంకరించారు. బహిరంగసభ ప్రాంతంలో కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, మెదక్, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థులు వెంకట్రామిరెడ్డి, గాలి అనిల్‌కుమార్ కటౌట్లను సైతం ఏర్పాటుచేశారు. మెదక్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని జహీరాబాద్, అందోలు, నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

## ఇప్పటికే 2.69 లక్షల టన్నుల

# ధాన్యం కొన్నాం

మేరకు కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. మారుమూల గ్రామాన్ని కూడా వదలిపెట్టకుండా చివరి గింజవరకూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలుతో కలిసి ఉత్తమ్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో ప్రభుత్వం సమర్థంగా ముందుకు వెళుతోందని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లు ఈ ఏడాది జరిగినంత సమర్థంగా గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. గత ఏడాది (2022-23) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 9న ప్రారంభిస్తే.. ఈ ఏడాది తాము మార్చి 23నే ప్రారంభించినట్లు తెలిపారు. నిరుడు మొత్తం 7031 కేంద్రాలను ఏర్పాటు చేస్తే.. ఈసారి తాము 7149 ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 6919 కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. సిద్దిపేటలో గత ఏడాది ఈ సమయానికి ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభం కాలేదని, ప్రస్తుతం 418 కేంద్రాల్లో ధాన్యం కొంటున్నారని మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉంచామన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు ఒక్క ధాన్యపు గింజను కూడా మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దని సూచించారు. "నిల్వ ఉన్న యాసంగి ధాన్యాన్ని గత ప్రభుత్వం ఎక్కువగా కొనుగోలు చేసింది. ఆ తర్వాత ధాన్యం పాడవుతుందని చెప్పి అమ్మకానికి పెడితే క్వింటాలుకు రూ.1702 ధర వచ్చింది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కమిటీ వేసి అదే ధాన్యాన్ని అమ్మితే క్వింటాలుకు రూ.2022 చొప్పున వచ్చింది. ధాన్యం వేలం ద్వారా రూ.1110.05 కోట్లు అదనంగా వచ్చాయి" అని ఉత్తమ్ వెల్లడించారు. గత ప్రభుత్వంలో సన్నబియ్యానికి, దొడ్డు బియ్యానికి తేడా లేకుండా వేలంలో అమ్మేశారని ఆరోపించారు. పౌరసరఫరాల శాఖను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా నడిపిందన్నారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ మాఫియా తయారైందని చెప్పారు.

జూన్ 9న ప్రధానిగా రాహుల్ ప్రమాణం
లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272 సీట్ల కంటే ఎక్కువగా గెలుచుకుంటుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 9న ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి కచ్చితంగా గెలుస్తుందని చెప్పారు. దేశ చరిత్రలో 70 రోజుల్లోనే 5 గ్యారెంటీలు అమలు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. వంద హామీలు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ.. పదేళ్లు అధికారంలో ఉండి కూడా వాటిని అమలు చేయలేదని ఆరోపించారు.

## దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ చిహ్నంపై ఖైరతాబాద్ నుంచి శాసనసభకు ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా అనర్హత వేటు వేయలేదని పిటిషనర్ పేర్కొనడంతో హైకోర్టు ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న నాగేందర్, న్యాయశాఖ కార్యదర్శి, స్పీకర్ కార్యాలయం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీచేసింది. స్పీకర్‌కు మాత్రం నోటీసు ఇచ్చేందుకు నిరాకరించింది. నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని గత మార్చి 14న ఇచ్చిన ఫిర్యాదుపై స్పీకర్ చర్య తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి సోమవా రం విచారణ చేపట్టారు.ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని, విచారణను ఈ నెల 25కు వాయిదా వేశారు. తొలుత పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. దానం నాగేందర్‌పై వేటు వేసేలా స్పీకర్‌కు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. స్పీ కర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని చెప్పారు. కనీసం తమ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకొని దానం కు నోటీసులు కూడా జారీ చేయలేదని అన్నారు. ఫిర్యాదు చేయడం కోసం స్పీకర్‌ను కలిసేందుకు ఎమ్మెల్యేలకు అనుమతి కూడా ఇవ్వలేదని తెలిపారు. మరో దారిలేకపోవడంతో రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని తెలిపారు.
దానం బీఆర్ఎస్ బీఫాంపై పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారని, ఆ పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారని వివరించారు. ఇది పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వేటు వేయాల్సిన విషయమని అ న్నారు. ఎమ్మెల్యే దానంపై అనర్హత వేటు వేసేందుకు స్పీకర్‌కు నిర్దిష్ట గడువు ఉన్నదని, ఈ మేరకు ఇతర కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని గుర్తుచేశారు. దీనిపై అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి ప్రతివాదన చేస్తూ, స్పీ కర్ కార్యాలయానికి నోటీసులు ఇస్తున్నప్పుడు స్పీకర్‌కు నోటీసులు అవసరం లేదని చెప్పారు. అనర్హత వేటు వే యాలని స్పీకర్‌పై ఒత్తిడి తెచ్చే అవకాశం లేదని అన్నారు. 2019లో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వాళ్లపై ఫిర్యా దు చేస్తే 2023 వరకు పరిష్కరించలేదని గుర్తుచేశారు.

## బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు : కేటీఆర్

వరంగల్‌లో వంద శాతం విజయం బీఆర్ఎస్‌దేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వరంగల్‌తో పాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో కేటీఆర్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పెద్దపల్లిలోనూ భారీ మెజారిటీతో గెలుస్తున్నామని అన్నారు. ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని అన్నారు.
అధికార కాంగ్రెస్‌పై ప్రజాగ్రహం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదని విమర్శించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నారు. కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు.
వరంగల్ నుంచి బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అభ్యర్థిత్వంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థి ఎంపిక జరిగిందని తెలిపారు. 2001 నుంచి కేసీఆర్‌తో కలిసి నడిచిన సుధీర్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీకైన వరంగల్ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

మచ్చలేని నాయకుడు కొప్పుల ఈశ్వర్
పెద్దపల్లిలో కూడా గులాబీ గెలుపు ఖాయమై పోయిందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మచ్చలేని నాయకుడిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ లాంటి ఉద్యమ గొంతుకను ఎన్నుకుంటేనే పార్లమెంట్లో తెలంగాణ వాణిని బలంగా వినిపించగలుగుతారని పేర్కొన్నారు.
అన్నదాతల నుంచి మొదలుకొని ఆటో డ్రైవర్ల దాకా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బీజేపీకి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అసలైన సమస్యలు చర్చకు రాకుండా ప్రజల దృష్టిని మరల్చే ఇలాంటి కుట్రలను క్షేత్రస్థాయిలో తిప్పి కొట్టాలని సూచించారు.

# జగన్మోహన్ రెడ్డిపై దాడి హేయమైన చర్య

**తెలంగాణ మాజీ వైఎస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి రోసిరెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్ )**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, జన హృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద విజయవాడలో జరిగిన దాడిని తెలంగాణ మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేమిరెడ్డి రోషిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇది హేయమైన చర్య అన్నారు. 2024 ఎన్నికల రణరంగంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి చేతకాకనే ప్రతిపక్ష కూటమి ఇలాంటి దుర్మార్గపు చర్యలకు దారుణమైన దాడులకు పాల్పడటం పిరికిపందల చర్య అన్నారు. దీనికి ప్రతిపక్ష నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొన్ని లక్షల మంది తల్లుల ఆశీర్వాదం ఉన్నది కాబట్టే వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. ఇటువంటి దారుణానికి ఒడిగట్టిన నిందితులు ఎవరైనా
సరే పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

# కవిత కేసులో మరో పరిణామం

ఎదుర్కొంటోన్నారు. ఇదే కేసులో సీబీఐ అధికారులు సైతం కవితను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

నేటితో జ్యుడీషియల్ కస్టడీని ముగిసిన నేపథ్యంలో కవితను అధికారులు ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా.. వాదనలను ఆలకించారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది నీతీష్ రాణా తన వాదనలను వినిపించారు. ఈడీ, సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ వాదించారు.

కవితను మరో 10 రోజుల పాటు తమ జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించేలా ఆదేశాలను జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. కవిత ప్రమేయం ఉన్నట్లు నిర్ధారించామని, మరింత సమాచారాన్ని ఆమె నుంచి రాబట్టాల్సి ఉందని న్యాయమూర్తికి వివరించారు.

సీబీఐ తరఫు న్యాయవాది వాదనలతో న్యాయమూర్తి ఏకీభవించారు. కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించారు. న్యాయస్థానం నుంచి వెలుపలికి వచ్చిన అనంతరం కవిత విలేకరులతో మాట్లాడటానికి ప్రయత్నించారు. ఇది సీబీఐ కస్టడీ కాదని.. బీజేపీ కస్టడీగా అభివర్ణించారు. అడిగిన ప్రశ్నలనే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని వ్యాఖ్యానించారు.

# గోడపత్రిక ఆవిష్కరించిన సిపి



**సిద్దిపేట ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కటిక్స్ బ్యూరో రూపొందించిన వాల్పోస్టర్ ను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేస్తాంగంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందిగంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల కేసులలో ఉన్న నిందితుల పై వారి యొక్క కదలికలపై నిఘా పటిష్టం చేయడం జరిగింది.అని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు నిరోధించేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మారకద్రవ్యాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టీఎస్ నాబ్ తీవ్రంగా శ్రమిస్తుందన్నారు. గంజాయి మరియు కల్తీకల్లును నిర్మూలిద్దాం మన సమాజాన్ని, మన ప్రజలను మనం కాపాడుకుందాం, గంజాయి మరియు కల్తీకల్లు అల్ప్రోజోలం, డైజోఫార్మా త్రాగడం వల్ల ప్రాణం పోతుంది ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. గంజాయి, డ్రగ్ మరియు కల్తీ కల్లు అల్ప్రాజోలం, డైజో ఫార్మా సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే ప్రజలు, పౌరులు స్టేట్ టోల్ ఫ్రీ నెంబర్ 8712671111, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, డయల్ 100 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున డ్రగ్స్, గంజాయి సమాచారం అందించిన వారికి నగదు రివార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు.తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి హోదాల్లో స్థిరపడాలని కలలు కంటున్నారు, కానీ కొంతమంది యువత గంజాయికి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు అయ్యి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు వారి తల్లిదండ్రుల కలలు కలలుగానే మిగిలిపోతున్నాయి. యువత గంజాయికి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి మధు, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి సిసిఆర్బి హెడ్ కానిస్టేబుల్ భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# 500 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో దాదాపు 1.05 కోట్ల రూపాయల విలువచేసే 500 టన్నుల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా కోటి విలువ చేసే మూడు లారీలు, నాలుగు డీసీఎంలను పోలీసులు, పౌరసరఫరాల అధికారులు సీజ్ చేశారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రెడ్డి పరారీ కాగా మరో నిందితుడు రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కాగా నిందితుడు రవిని బియ్యం రవాణాపై ప్రశ్నించారు. రైతులు దగ్గర నుంచి ప్రభుత్వం సేకరించిన వడ్లను తీసుకుని బయట విక్రయించుకుంటున్నట్లు నిందితుడు తెలిపారు. ఈ ఘటనపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 60 శాతం బియ్యం ప్రజల దగ్గర ఉన్న రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇవే బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.

టాస్క్ ఫోర్స్, పౌరసరఫరాల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో పాశమైలారం పారిశ్రామిక వాడలో ఓ ప్లాంట్ 500 టన్నుల బియ్యం పట్టుబడ్డాయన్నారు. పారిశ్రామిక వాడలో గుట్టుచప్పుడు కాకుండా నిందితులు ఓ ప్లాంట్‌ను అద్దెకు తీసుకుని రైస్ మిల్ ఏర్పాటు చేసి రీసైక్లింగ్ వ్యవహారం నడిపిస్తున్నారని వెల్లడించారు.

గోనె సంచులపై పౌరసరఫరాల శాఖకు సంబంధించిన దొంగ ముద్రలు వేసి, దొంగ బిల్లులు సృష్టించి అదిలాబాద్ రాంపూర్ వినాయక ట్రేడర్స్ పేరు మీద ఎఫ్‌సీఐ గిడ్డంగికి ఇతర జిల్లాలకు పంపిణీ చేసినట్లు గుర్తించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయని ఎస్పీ రూపేష్ వివరించారు.



# ఇంటిదగ్గరే ఓటింగ్?! పోస్టల్ బ్యాలెట్స్ చర్యలు..

**మూడో తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**వృద్ధులు, జర్నలిస్టులు, వికలాంగులు, విధుల్లో ఉన్న సిబ్బంది అర్హులు**

**తెలంగాణలో మే 13న పోలింగ్**

**మొత్తం ఓటర్లు 14 లక్షలకు పైనే**

**30వ తేదీ నుంచి పోస్టల్ బ్యాలెట్స్ ప్రింటింగ్**

**మొత్తం 15 లక్షల పోస్టల్ బ్యాలెట్స్ ముద్రణ**




తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎలక్షన్ కమిషన్ అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మే 3వ తేదీ నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని యోచిస్తున్నారు. మే 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో సాధారణ పోలింగ్‌కు నాలుగు రోజుల ముందుగానే ఈ పక్రియను పూర్తి చేయాల్సి ఉండడంతో 8వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పూర్తి చేయాలని ఈసీ నిర్ణయించింది. దీంతో అధికారులు వేగంగా అడుగులు వేస్తున్నారు.

30వ తేదీన పోస్టల్ బ్యాలెట్స్ ముద్రణ..
పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను ఈనెల 30న మొదలు పెట్టి రెండో తేదీలోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఎన్నికల సంఘం నిర్ణయించినట్టుగా పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ఆయా జిల్లాల్లోనే ముద్రించనున్నాయి. కాగా, ఈవీఎం యంత్రాలపై ఉంచే బ్యాలెట్ పత్రాలను హైదరాబాద్‌లోనే ముద్రించాలని అధికారులు నిర్ణయించారు.

అర్హులు వీరే%౫
%85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. వృద్ధులతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, కేంద్ర సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు, జర్నలిస్టులు, దివ్యాంగులు కూడా పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంది. ఈ అవకాశం ఎంచుకున్న దివ్యాంగులు, వయోవృద్ధులు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు రెండో దఫా శిక్షణ సందర్భంగా ఏర్పాటు చేసే ఫెసిలిటీ కేంద్రంలో ఓటు వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు.
14లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు..
తెలంగాణలో 85ఏళ్ల వయసు దాటినవారు 4.50 లక్షల మంది ఉన్నట్లు అంచనాగా ఉంది. ఇక దివ్యాంగ ఓటర్లు సుమారు 5లక్షలు, ఎన్నికల విధుల్లో పాల్గొనేవారు 2.60లక్షల మంది ఉద్యోగులు ఉంటారని అంచనాగా ఉంది. మరోవైపు రాష్ట్రానికి చెందిన 15 వేల మందికిపైగా ఉద్యోగులు దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. వారికి రిజిస్టర్ పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను పంపాల్సి ఉంటుంది. దీంతో లోక్‌సభ ఎన్నికలకు సుమారు 13 లక్షల పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ముద్రించాలని అధికారులు నిర్ణయించారు.

# నామినేషన్ల స్వీకరణ,హెల్ప్ డెస్క్ సేవల పట్ల అవగాహన కలిగి వుండాలి

**– జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంతు కే.జెండగే**





**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**
నామినేషన్ల స్వీకరణ,హెల్ప్ డెస్క్ సేవల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సూచించారు.సోమవారం నాడు కలెక్టరేట్ లో నామినేషన్లు,ఎన్ కోర్,హెల్ప్ డెస్క్ టీముల అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ...భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నామినేషన్స్ ప్రక్రియలో పరిశీలన,తిరస్కరణ ముఖ్యమైన అంశాలైనందున సరైన అవగాహన పొందాలని,పోటీ చేసే వ్యక్తి భారతదేశ పౌరుడు అయి వుండాలని,నామినేషన్ల స్క్రూటినీ తేదీ వరకు 25 సంవత్సరాల వయస్సు నిండి వుండాలని,ఎలాంటి నేరచరిత్ర ఉండకూడదని,దివాళా తీయడం,గత ఎన్నికలో పోటీ చేసి ఎన్నికల ఖర్చును సమర్పించని వారు అనర్హులని అన్నారు.నామినేషన్స్ ప్రక్రియ 6 పార్టులుగా ఉంటుందని,మొదటి పార్టులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ,స్థానిక పార్లమెంట్ నియోజకవర్గ ఓటరు అయిన ఒక్క ప్రపోజర్ సంబంధించినదని,రెండవ పార్టులో ఇండిపెండెంట్,రిజిష్టర్డ్ పార్టీ సంబంధించి పది మంది ప్రపోజర్స్ సంబంధించినదని,మూడవ పార్టు గుర్తులు కేటాయింపు వివరాలకు సంబంధించినదని,నాలుగవ పార్టు నామినేషన్ తేదీ,సమయం వివరాలకు సంబంధించినదని,ఐదవ పార్టు రిటర్నింగ్ అధికారి చేత ఆమోదం,తిరస్కరణ సంబంధించినదని,ఆరవ పార్టు రశీదు సంబంధించినదని తెలిపారు.నామినేషన్ల ప్రక్రియ ఎన్ కోర్ ద్వారా ఆన్లైన్ నమోదు చేయాలని,నామినేషన్ల ప్రారంభం నుండి ప్రతి వివరాలు నమోదు చేయాలని తెలిపారు.హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు నామినేషన్లు,డిపాజిట్లు,ప్రపోజర్స్,గుర్తుల కేటాయింపు,ఫామ్ -26 సంబంధించిన విషయాలు,నోటరీ విషయాలపై సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.హెల్ప్ డెస్క్ లో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఓటరు జాబితాలతో ఉండాలని,అభ్యర్థుల ప్రమాణంపై,చెక్ లిస్ట్ ప్రకారం నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పొందాలని సూచిస్తూ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ వేసే వారు జనరల్ కేటగిరీలో 25 వేలు,ఎస్.సి.,ఎస్.టి. కేటగిరీలో 12 వేల 500 డిపాజిట్ చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కె.నర్సిరెడ్డి,ఆర్.హరినాధరెడ్డి శిక్షణా కార్యక్రమం నిర్వహి ంచారు.కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్,భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్,తహశీలుదార్లు,డిప్యూటీ తహశీలుదార్లు పాల్గొన్నారు.

# బీజేపీపై జనంలో మౌన వ్యతిరేకత

**ఆ పార్టీకి 370, ఎన్డీఏకి 400 సీట్లు అసాధ్యం.. మోదీ హవా తగ్గింది..**

**విపక్షాలపై అణిచివేత వికటించనుంది**

**పలు రాష్ట్రాల్లో బీజేపీ స్కోరు తగ్గడమేగానీ పెరగదు**

**ఫలితాల తర్వాత ఎన్డీఏ పార్టీలు సొంత నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది**

**తటస్థ పార్టీలూ కీలకపాత్ర పోషిస్తాయి**

**ఇండియా కూటమి' అంచనాలు**

**250 సీట్ల వరకూ సాధించగలమని ధీమా**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎన్ని సీట్లు సాధిస్తుంది? ఇండియా కూటమి ఎన్ని గెల్చుకుంటుంది? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. దేశ రాజధానిలో దీనిపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఎన్డీఏకు, తమకు మధ్య 50 నుంచి 70 సీట్లకు మించి తేడా ఉండకపోవచ్చునని ఇండియా కూటమి వర్గాలు చెబుతున్నాయి. ఇందుకు వారు అనేక కారణాలు చూపిస్తున్నారు. 1. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతోపాటు మోదీ వ్యవహార శైలి నచ్చని అనేక ఇతర వర్గాలవారు మౌనంగా సంఘటితమవుతున్నారు. వారే ఈ ఎన్నికల్లో నిర్ణాయక శక్తిగా మారనున్నారు. 2. 2019తో పోలిస్తే 2024లో మోదీ హవా అంతగా లేదు. జనంలో ఆయన మీద మోజు తగ్గిపోతోంది. 3. గత లోక్‌సభ ఎన్నికల్లో యూపీ, గుజరాత్, కర్ణాటక, హరియాణా, అస్సాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో బీజేపీ అత్యధిక సీట్లు సాధించింది. ఈసారి ఆయా రాష్ట్రాల్లో ఎంతో కొంత నష్టం తప్పదు 4. బీజేపీకి మోదీ ఏకైక నాయకుడిగా మారటంతో రాష్ట్ర, జాతీయస్థాయి అన్ని ఎన్నికల్లోనూ ఆయన మీదే ఆధారపడే పరిస్థితి ఆ పార్టీకి ఉంది. పలు రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి నేతలను పెద్దఎత్తున బీజేపీలో చేర్చుకుంటున్నారు. ఇది ఆ పార్టీకి వ్యతిరేకంగా మారే అవకాశం ఉంది. 5. ప్రతిపక్ష పార్టీలపై ఒవైపు తీవ్ర అణిచివేత చర్యలకు పాల్పడుతూ మరోవైపు వారినే అవినీతిపరులుగా చిత్రిస్తూ మోదీ చేస్తున్న ప్రచారం పస కోల్పోతోంది. ఇది వికటించే అవకాశాలున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్డీఏకు, ఇండియా కూటమికి మధ్య 50 నుంచి 70 సీట్ల తేడా మాత్రమే ఉంటే.. ఎన్డీఏ కూటమిలో ఉన్న పార్టీలే కాక బీజేడీ, అకాలీదళ్, అన్నాడీఎంకే వంటి తటస్థంగా ఉన్న పార్టీలు కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయని ఇండియా కూటమి భావిస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏలో అజిత్ పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్‌షిండే శివసేన, నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని లోక్‌జనశక్తి, అప్నాదళ్, ఆర్ఎల్డీ, తెలుగుదేశం, జనసేన ఉన్నాయి. ఎన్నికల అనంతరం ఎన్డీఏ కూటమిలోని పార్టీలు ఫలితాలనుబట్టి రాజకీయ సమీకర ణల్లో భాగమయ్యే అవకాశాలు లేకపోలేదని ఇండియా కూటమి వర్గాలు తెలిపాయి. మరోవైపు గత ఎన్నికలతో పోలిస్తే వివిధ రాష్ట్రాల్లో ఫలితాలు మారే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నాయి. రామమందిర ప్రభావం ఎంత ఉన్నా ఉత్తరప్రదేశ్‌లోని 80 సీట్లలో ఈసారి 15 సీట్లన్నా తమకు దక్కుతాయని ఇండియా కూటమి ఆశిస్తోంది. ఆ రాష్ట్రంలో బీసీలు, మైనారిటీలు సంఘటితం కావడం, మాయావతి ప్రభావం దాదాపు తగ్గిపోవడం ఇందుకు కారణాలుగా చెబుతున్నారు. మహారాష్ట్రలో అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే బీజేపీతో చేతులు కలిపినాప్రజలు శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రేల వైపే సానుకూలంగా ఉన్నారని, ఈసారి తమ కూటమి మొత్తం 48 సీట్లలో సగమైనా సాధిస్తుందని పేర్కొంటున్నారు. ఇక పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పుంజుకుంటున్నా మొత్తం 42 సీట్లలో 20 దాటే అవకాశాలు లేవని వారు భావిస్తున్నారు. బిహార్‌లో గత ఎన్నికల్లో ఎన్డీఏ 39 సీట్లు సాధించిందని, తరచూ పార్టీలు మారే నితీష్ కుమార్ విశ్వసనీయత తగ్గిపోవడం, వివిధ సామాజిక వర్గాలు, మైనారిటీలు సంఘటితమై ఇండియా కూటమికి దన్నుగా నిలవటం వల్ల ఎన్డీఏ సంఖ్యాబలంఈసారి 25 సీట్లకు దాటే అవకాశాలు లేవని అంటున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లలో దాదాపు అన్ని సీట్లు గత ఎన్నికల్లో బీజేపీ గెల్చుకుంది. ఈసారి ఆ రాష్ట్రాల్లో 8 నుంచి 10 సీట్లు కోల్పోవచ్చని తెలుస్తోంది. కర్ణాటకలో గత ఎన్నికల్లో 28 సీట్లలో 25 సీట్లు గెలుచుకున్న ఎన్డీఏ సంఖ్యాబలం ఈసారి 15 సీట్లలోపే పరిమితం అయ్యే అవకాశాలున్నాయి.
తెలంగాణలో బీజేపీ గతంలో గెలుచుకున్న నాలుగు సీట్లనే నిలబెట్టుకోవడం కష్టమని, తమిళనాడు, కేరళలో ఆ పార్టీకి సీట్లు వచ్చే అవకాశాలు లేవని ఇండియా కూటమి వర్గాలు తెలిపాయి. ఇక ఒడిశాలో గతంలో మాదిరే గరిష్ఠంగా 8 సీట్లకు మించి గెలుచుకోలేదని, అస్సాంలో ఏడు సీట్లు గెలుచుకోవచ్చని వారు అంటున్నారు. జార?ండ్‌లో 10, ఛత్తీసగఢ్‌లో 8, హర్యానాలో 7, ఉత్తరాఖండ్‌లో మూడు సీట్లు గెలుచుకున్నా బీజేపీకి అధికారం దక్కదని పేర్కొన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ అరెస్టు కారణంగా వచ్చిన సానుభూతితో ఇండియా కూటమి కనీసం 3 సీట్లనైనా గెల్చుకుంటుందని అంచనా వేస్తున్నారు. మొత్తమ్మీద బీజేపీ చెబుతున్నట్లుగా సొంతంగా 370 సీట్లు, ఎన్డీఏ కూటమి 400 సీట్లకుపైగా సీట్లను సాధించే పరిస్థితి లేదని చెబుతున్నాయి.

## సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పలువురు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. తాజాగా బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాజ్ మహమ్మద్, రవీందర్ రెడ్డి తదితరులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తదితరులు ఉన్నారు. అంతకుముందు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజగోపాల్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు



# విద్యార్థినికి డి స్ సి ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కు స్టడీ మెటీరియల్ పంపిణీ

**ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు**



పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 15 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన మియ్యపురం భాగ్యలక్ష్మి- రమేష్ కూతురు దివ్య డి స్ సి ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ కావాలని స్థానిక నాయకులు గౌడ సంఘం వారు వారి ఆర్థిక పరిస్థితి గురించి చెప్పి దివ్య కు స్టడీ మెటీరియల్ అందజేయమని ఏగోలపు కుమార్ గౌడ్ ట్రస్టు ను సంప్రదించారు. వెంటనే స్పందించి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ ఈరోజు మియ్యపురం దివ్య డివో రమేష్ డి స్ సి ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు, ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ బంగారు భవిష్యత్తుకు విద్య చాలా అవసరం.ఆర్థిక కారణాల వల్ల నిరుపేద కుటుంబాలకు చదువులు భారం కాకూడదని ,భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించినట్లయితే నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని నిరుపేద విద్యార్థుల చదువుల కోసం మా ట్రస్టు ఆధ్వర్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు మట్టిలో మాణిక్యం అయిన చదువుల తల్లి మియ్యపురం దివ్య కు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది అన్నారు. ఇట్టి కార్యక్రమానికి మానవత దృక్పథంతో వెంటనే స్పందించి స్టడీ మెటీరియల్ అందజేసిన ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ కు దివ్య గారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో గుర్రం పరశురామ్ గౌడ్, తిగల సతీష్,గుర్రం సతీష్ గౌడ్,మ్యాడగొని శ్రీనివాస్ గౌడ్, చాట రాకేశ్,వడ్లకొండ రమేష్ గౌడ్,తీగల రమేష్,ముత్యం శ్రీనివాస్ గౌడ్,గుర్రం సదయ్య గౌడ్,కిరణ్ గౌడ్,పడాలసంతోష్ గౌడ్,కంది అజేయ్, పొలుదాసరి అజేయ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామాచంద్రస్వామి కళ్యాణ మహోత్సవముకు ముస్తాబైన కోమట్లగూడెం రామాలయం



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 15(అక్షరం న్యూస్) గంగారం మండల కేంద్రము లో ని కోమట్లగూడెం సీతారామచంద్రస్వామి ఆలయం లో ఈనెల 17న తేదీ న శ్రీ రామనమీసీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు 16 వ తేదీన పాలపురక తీసుకువచ్చి అలంకరించడం భద్రాచలం నుంచి వచ్చిన తలంబ్రాలు తీసుక రావడం రామాలయంలో పసుపురంనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగుతుందని ఆలయ చైర్మన్ సైపా సురేష్ తెలిపారు 17తేది కళ్యాణం18వ తేదీ రామాలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు అదే రోజు రాత్రి నాగవల్లి కార్యక్రమం కలదు నాగవల్లి సందర్భంగా 21రజాల ప్రసాదాలు తదితగా కార్యక్రమాలు కలదు 17 తేదీ న సీతామాచంద్ర స్వామి కళ్యాణ కలదు భక్తుల కోసం రామాలయం లో తాగునీటి వసతి చలువ పందిర్లు క్యూలైన్ లో ఏర్పాటు చేపట్టడం జరిగుతుంది అలాగే కళ్యాణం రోజున మహాఅన్నదాన కార్యక్రమం కలదు ఈకార్యక్రమంలో ప్రధాన అర్చకుడు సునారి వెంకటేశ్వర్లు వైఎస్ చైర్మన్ ప్రతాపాన్ని శ్రీ కాంత్ డైరెక్టర్లు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి...!



- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.
- 20 శాతం నిధులు ముందస్తుగా మంజూరు.
- వేములవాడ పట్టణంలో పాఠశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్.

రాజన్నసిరిసిల్లవేములవాడ,ఏప్రిల్ 15(అక్షరం న్యూస్

ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టే



అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి వేములవాడ, పట్టణ పరిధి లోని ప్రభుత్వ పాఠశాలలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల వైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు.

పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేయాల్సిన మరమ్మత్తు పనులు అదనపు తరగతుల నిర్మాణం టాయిలెట్స్, మొదలగు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను కలెక్టర్ పరిశీలించి, ప్రాధాన్యత ప్రకారం పనులు వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే పనులకు నిధులు ఎప్పటికప్పుడు చెల్లించడం జరుగుతుందని, అభివృద్ధి పనుల ప్రతిపాదనలో 20 శాతం మేర నిధులు పనులు ప్రారంభించిన వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి. ఈ. ఓ రమేష్ కుమార్ , వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న జడ్పిటిసిలు, ట్యాక్స్ చైర్మన్లు

**మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెసులోకి బండారి రామ్మూర్తి, బొద్దుల లక్ష్మణ్, చదువు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి..**



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 15 అక్షరం న్యూస్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలోకి పలు పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో చేరారు. ఇద్దరు జడ్పిటిసి లతోపాటు భారాస, బీఎస్పీ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో పార్లమెంటు ఎన్నికల సనహక సమావేశంలో ఎమ్మెల్యే విజయరన్నారు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ గూటికి చేరారు. పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, పెద్దపల్లి సహకార సంఘం చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ చైర్మన్ చదువు రామ్ చంద్రారెడ్డి, పెద్దపల్లి పురపాలక కౌన్సిలర్లు దేవానంది రమాదేవి, అష్రఫ్ లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు గుడ్ బై చెప్పి తమ పార్టీలో చేరారన్నారు.

## సంగెంలో భారీగా బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు



వరంగల్ జిల్లా /సంగెం /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్.

రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, మరియు ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ఆధ్వర్యంలో సంగెం మండల నుండి లోహిత మరియు షాపూర్ గ్రామాల నుండి సుమారు 100 మందితొ కాంగ్రెస్ పార్టీలో చేరారు.లోహిత ఎంపీటీసీ అడ్డగట్ల దుర్గారావు,షాపూర్ మాజీ సర్పంచ్ పేరాల రాజు, కాపుల కనపర్తి సొసైటీ డైరెక్టర్ పేరాల రాజు వార్డు మెంబర్లు, బొడిగ రజిత సదయ్య, పేరాల రాజయ్య సంపత్ ,టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఓరుగంటి రాజు, టిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు రైడాల రాజు, మచ్చ యాదగిరి,

షాపూరం టిఆర్ఎస్ అధ్యక్షులు పేరాల దిలీప్ రావు, కార్యక్రమంలో సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు,జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,అంజన్ రావు, మండల నాయకులు మునుకుంట్ల మోహన్ పాల్గొన్నవారు ,షాపూర్ గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు,దోనికల శ్రీను, శ్రీహరి,సమ్మారావు, ఆంజనేయులు తదితరులు పొల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది....!



- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..
- వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామనుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల నాయకులు, ఏసుక్రీస్తు శిష్య బృందం సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, రజక సంఘం సభ్యులు.
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 15 (అక్షరం న్యూస్):

పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామనికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు రొమాల ప్రవీణ్, యాదవ సంఘనికి చెందిన మెడిదల పరుశరాములు,మెడిదల శ్రీనివాస్,పోట్ల మధు,ఏసుక్రీస్తు శిష్య బృందం బస రాజు ,రజక సంఘం చెందిన కొత్తకొండ రమేష్,దేవయ్య ,హమాలి సంఘానికి చెందిన సుంకపాక శంకరయ్య వారి ఆధ్వర్యంలో సుమారు 200 మంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది అన్నారు..రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు..



ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నూకలమర్రి గ్రామనికి చెందిన వివిధ కుల సంఘ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులకు ఘనస్వాగతం పలుకుతున్నాం అన్నారు..

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్నా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయలన్నారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు..

పేద ప్రజలకు,ఎస్సి,ఎస్టీ,బీసీ లకు సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అన్నారు..గత పది సంవత్సరాల బిఆర్ఎస్,బీజేపీ ప్రభుత్వల వలన కేంద్ర,రాష్ట్రలకు ఒరిగింది ఏమి లేదన్నారు..కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రంలో,దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు..దేశంలో,రాష్ట్రంలో పేద ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రజా పాలనకు స్వీకారం చుట్టారని దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో అధికారంలోకి వచ్చిన గత పాలకులు తెలంగాణ పదాన్ని దూరం చేసుకున్న నాడే ప్రజలతో పేగు బంధం తెగిపోయింది అన్నారు..కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచుతూ సామాన్యులను రోడ్డున పడేస్తుందని అన్నారు..రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 25 మందికి ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్స

**కంటి ఆసుపత్రి రేకుర్తి కరీంనగర్‌కు తరలింపు**



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 15 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంనుండి లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో 25 మందిని ఉచిత కంటి శుక్ల%శీ% శస్త్ర చికిత్సల కోసం లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ కు సోమవారం రోజున తరలించడం జరిగింది వీరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారు ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320%+% ఛార్టర్డ్ గవర్నర్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్ అబ్దుల్ వాసే లయన్ బుద్దార్తి సతీష్ కుమార్ శంషీర్ పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఐక్యంగా ఉండి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

**ప్రజా ఆరోగ్యఉద్యోగుల సంఘం 3194 ఐఎన్టియుసి డైరీ ని ఆవిష్కరించిన డిఎం. హెచ్. ఓ డా.శిరీష**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఏప్రిల్.15 /అక్షరం న్యూస్‌బీ ఉద్యోగులు కష్టపడి పని చేసి, ఐక్యంగా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్ శిరీష అన్నారు. ప్రజా ఆరోగ్యఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి 3194 సంఘం డైరీ ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష మరియు డిసిహెచ్ఎస్ రవిబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి ల్.ఫైజ్ మొయిద్దీన్, నాగభూషణం ,గౌంది వెంకటేశ్వర్లు మరియు శ్రీనివాస్ , రమేష్ మాట్లాడుతూ ఐఎన్టియు సి యూనియన్ యొక్క ఐక్యత గురించి వివరించడం జరిగినది .ఇలాగే అంతా ఐక్యతతో ఉంటే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోవచ్చని పిలుపునిచ్చారు.

## ధ్వజస్తంభానికి వైభవంగా గ్రామోత్సవం...



సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్15 (అక్షరంన్యూస్):-

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం లో ప్రతిష్టించే ధ్వజస్తంభానికి సోమవారం అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ సమీపంలో దాతల సహకారంతో సుమారు రూ 2 కోట్లతో నిర్మించిన కోదండ రామాలయం లో ఈనెల 19, 20, 21 తేదీలలో ఆలయ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవాలు నిర్వహించనున్నారు.ఈ నేపద్యంలో వరంగల్ పట్టణం పైడిపల్లి లో తయారు చేయించిన రాతి శిలా ధ్వజస్తంభాన్ని పట్టణానికి తీసుకురాగా ఘన స్వాగతం పలికారు. అనంతరం నేరేడుచర్ల పట్టణంలోని ప్రధాన వీధులలో మేళ తాళాలతో, జై శ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కోర్టులో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**హైకోర్టు పోర్టు ఫోలియో జడ్జిని కలిసిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ కార్యవర్గం....**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.15/ అక్షరం న్యూస్: కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గం తెలంగాణ హైకోర్టు జస్టిస్ యన్వి.శ్రావణ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్టుపోలియో జడ్జి ను ఈ రోజు తెలంగాణ హైకోర్టు లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ కొత్తగూడెం కోర్టు లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి పోర్టు ఫోలియో జర్జీ సానుకూలంగా స్పందించారని లక్కినేని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, జనరల్ సెక్రటరీ ఎంయస్ఆర్ .రవి చంద్ర, లైబ్రరీ సెక్రటరీ మహ్మద్ సాదిక్ పాషా, ఏ.కరుణకర్, యస్.ప్రవీణ్, డి.రవి కుమార్ ,మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ కళా దినోత్సవం





సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్15 (అక్షరంన్యూస్)

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురంలో ప్రపంచ కళా దినోత్సవ కార్యక్రమాన్నిమహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ బి వెంకటప్పయ్య అధ్యక్షతన ప్రపంచ కళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు డ్రాయింగ్ చేసిన వివిధ కళాఖండాలను క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు ఎల్ శ్రీనివాసరావు పెంచికల్ దీన్నే జిహెచ్ఎం పరిశీలించారు ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు డ్రాయింగ్ చేసిన కళాఖండాలు చాలా బాగున్నాయి అని విద్యార్థుల్లో అంతర్గత సామర్థ్యాలు సృజనాత్మకత డ్రాయింగ్ చేయడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డ్రాయింగ్ టీచర్ ఓం ప్రకాష్ ను జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల డ్రాయింగ్ టీచర్ పి నగేష్ ను ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ డ్రాయింగ్ పోటీలలో 50 మంది డ్రాయింగ్ చేసిన వివిధ కళాఖండాలలో ఆరుగురు విద్యార్థులను విజేతలుగా సెలెక్ట్ చేసిన తర్వాత వారికి క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులను బహూకరించారు విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు ఎం రవీందర్ రెడ్డి పాఠశాల ఏటీపీ బి ఉపేందర్ రావు ఉపాధ్యాయులు నాగరాజు సాయికుమార్ ఖాసీం మహేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తా..





- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..
- ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున వ్యాపారాలు చేసుకోండి., పద్మశాలి బడా వ్యాపారస్తులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..
- పద్మశాలి సంఘం నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

జ్యోతినగర్ ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక మార్కండేయ కాలనీ లక్ష్మీ ప్రసన్న కాన్ఫరెన్స్ హాల్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది..ఈ మేరకు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ 8వ కాలనీ అధ్యక్షుడు, పద్మశాలీ జిల్లా సేవా సంఘం ఉపాధ్యక్షుడు గుండేటి రాజేష్ అద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పద్మశాలీ సేవా సంఘం, పోపా, మహిళా సంఘం, యువజన సంఘం ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.- కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండారు రాయమల్లు, బూర్ల దామోదర్ తో పాటు టిడిపి, బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అనుమా రాజమల్లు, గుండేటి శంకర్, సిరిమల్ల జయరాములు, సిరిపురం మాణిక్యం, తాటికొండ రవీందర్, కానుగంటి నారాయణ, కన్నం ప్రభాకర్ లతో పాటు సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ- పద్మశాలీ సేవా సంఘం అభివృద్ధి కోసం చూస్తానని, సేవా సంఘం ఫంక్షన్ హాల్ పూర్తి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో పద్మశాలీ వ్యాపారస్తుల కోసం వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా అందిస్తానన్నారు. సోడాలు, పచ్చళ్ళు సంఘం వారి జీవనోపాధి కోసం పథకాలు, ఇండ్లు లేని వారికీ గృహలను అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ సేవా అధ్యక్ష, కార్యదర్శులు బందారి రాజమల్లు, బూర్ల దామోదర్, పొపా వడ్డేపల్లి దినేష్ , మహిళా సంఘం మాటేటి మౌనిక, యువజన సంఘం మాటేటి సతీష్, వేణు, సంఘం, కాంగ్రెస్ నాయకులు వెంగల బాపు, దాసరి ఉమ, సాంబమూర్తి, కాంగ్రెస్ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, నాయకులు పాతిపల్లి ఎల్లయ్య, ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్ అనుమ సత్యనారాయణ, ఆడేపు రవి, దేవేనపల్లి చక్రపాణి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలదిన్నె గ్రామంలో అగ్ని ప్రమాదం





**ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్.**

సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్15 (అక్షరంన్యూస్):-

నేరేడుచర్ల మండల కేంద్రంలోని పెంచికలదిన్నె గ్రామంలో మసీదు ప్రక్కనున్న ప్రస్తుత నీటి ప్రవాహం లేని వాగు లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. వాగు కిరువైపులా ఉన్న నివాసులు అయోమయస్థితిలో భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామస్తులు వీరమాచినేని కృష్ణయ్య , పసుపులేటి నరసింహారావు , పృధ్వి పత్రిక ప్రతినిధి భార్గవ్ సైదులు , అల్వాల శ్రీధర్ , షేక్ జానీ , గంట నాగరాజు , జీడిమెట్ల సైదులు , పెండెం హరిబాబు మంటలు చల్లార్చి ప్రయత్నం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసుకు తెలియపరచగా వెంటనే అప్రమత్తమై గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ సిబ్బందితో పంపించారు. ఆ వాటర్ ట్యాంక్ ద్వారా మరియు నీటి పైపుల ద్వారా మంటలను చల్లార్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు మరియు వీరమాచినేని కృష్ణ య్య , పసుపులేటి నరసింహారావు మాట్లాడుతూ నేరేడుచర్ల మండల కేంద్రానికి ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వారు అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో వేసవికాల అధిక ఎండల దృష్ట్యా అకారణంగా అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి అని వారు అన్నారు. ఇట్టి అగ్ని ప్రమాదాల నుండి ప్రజల ఆస్తులు ప్రాణాలు కాపాడుటకు మన నేరేడుచర్ల మండల పరిధిలో అగ్నిమాపక కేంద్రం ఫైర్ స్టేషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను వారు సంయుక్తంగా కోరారు.

## నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ
- నామినేషన్ దాఖలు సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్
- నామినేషన్ల స్వీకరణకు పకడ్బంది ఏర్పాట్లు- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -15 అక్షరం న్యూస్

నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు.

నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, తదితర అంశాలను కలెక్టర్ అధికారులకు వివరించారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, స్క్రుటిని ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్స్, డిపాజిట్ సొమ్ము, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని, స్క్రూటినీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2ఏ, అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

అభ్యర్థుల ప్రతిపాదకులు తప్పనిసరిగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా ఉండాలని, అభ్యర్థి వయసు, కులం వివరాలు నామినేషన్ పేపర్ పై నమోదు చేయాలని, రాజకీయ పార్టీల తరఫున నమోదు చేసే అభ్యర్థులు వారి డిక్లరేషన్ ఫారం సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26 లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజకవర్గం పేరు, రాష్ట్రం పేరు, ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసులు వివరాలు, ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు,వృత్తి, విద్యార్హతలు, మొదలగు అన్ని వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి దాఖలు చేసిన అఫిడవిట్లో ప్రతి పేజీ పై అభ్యర్థి సంతకం చేసి ఉండాలని, అఫిడవిట్ నోటరీ చేయాలని లేదా కమీషనర్/ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రమాణం చేయాలని, అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ తీసుకున్న తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అఫిడవిట్ లో అన్ని కాలంలు నింపి ఉన్నాయా, ధృవీకరించిన ఓటరు జాబితా కాపీ (అభ్యర్థి ఇతర నియోజకవర్గ ఓటర్), ఫారం ఏ, ఫారం బీ , కుల ధ్రువీకరణ పత్రం , డిపాజిట్, ప్రతిజ్ఞ అంశాలను పరిశీలించి చెక్ లిస్ట్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు, ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, నామినేషన్ ప్రక్రియ లో పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఉద్యమకారుడా నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు మంత్రి శ్రీధర్ బాబు



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 15(అక్షరం న్యూస్) ఉద్యమంలో అలుపెరుగని వీరుడు ఉద్యమ సమయంలో ఒకటిగా ఉండి వేలాది మందిని తయారు చేసినటువంటి ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీదర్ బాబు ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు , మక్కన్ సింగ్ , వివేక్ వెంకటస్వామి , అట్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రేమ సాగర్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఐలయ్య యాదవ్ కు స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ

అలుపెరుగని ఉద్యమ కార్లకు త్వరలోనే మంచి స్థాయిలో నిలబెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఉద్యమకారులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -15: అక్షరం న్యూస్

నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో యాసంగి 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్ హనుమాన్ టెంపుల్ ప్రారంభం



జ్యోతి నగర్ ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నియోజకవర్గం 5వ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ లో హనుమాన్ ఆలయ ద్వాజస్తంభం స్థాపన కార్యక్రమం సోమవారం వేద మంత్రోచ్చారణ మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ హాజరయ్యారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను సహకరిస్తూ మీ యొక్క అమూల్యమైన ఓటు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా నిరుపేద కుటుంబాల బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని విషయం మర్చిపోకుండా హస్తం గుర్తుకు ఓటు వేస్తూ పూర్తిస్థాయిలో సహకరించి పార్లమెంట్లోకి మన గొంతు గా పంపించాలని కోరారు.

## ఏసీబీ వలలో ఆర్టీసీ డిపో మేనేజర్



హనుమకొండ/భీమదేవరపల్లి/ ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలో సోమవారం రోజున స్థానిక మన్విత హోటల్ లో ఆర్టీసీ డిపో మేనేజర్ డబ్బులు తీసుకుంటుండగా ఏసిబికి చిక్కిన సంఘటన చోటు చేసుకుంది. హుజూరాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ తాడికొండ రవీందర్ కు డిపో మేనేజర్ శ్రీకాంత్ చార్జి మెమో ఇచ్చాడు. చార్జి మెమో ఎత్తేయడానికి రూ. 30 వేలు డిమాండ్ చేశాడు. రూ. 10 వేలు ఇచ్చినప్పటికీ మిగతా డబ్బుల కోసం డిమాండ్ చేయగా విసుగు చెంది డ్రైవర్ రవీందర్ ఏసీబీని ఆశ్రయించాడు. సోమవారం రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా హుజూరాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్ ని రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో అధికారులు పట్టుకున్నారు.

# నేటి యువతకు దిక్సూచి గడ్డం వంశీ

- కాక మనవడిని ఎంపీగా గెలిపిద్దాం
- ఎన్నికల హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్నాం
- కాంగ్రెస్ను విమర్శించే అర్హత బిజెపికి టిఆర్ఎస్కు లేదు
- శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 15 అక్షరం న్యూస్

వ్యాపార రంగంలో పిన్నవయసులోనే తన ప్రతిభతో దూసుకెళ్తున్న గడ్డం వంశీ నేటి యువతకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తున్నారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖమంత్రి వృధుల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

తనకున్న అనుభవం తో ప్రజా సేవ చేయాలని సంకల్పంతో ఉన్న గడ్డం వంశి తన తాత వెంకటస్వామి తండ్రి వివేకానంద వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాజకీయాల్లోకి వచ్చారని కాంగ్రెస్ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు అందరూ అండగా నిలవాలని అధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

పెద్దపల్లి పట్టణంలోని బంధం పల్లి లో గల స్వరూప గార్డెన్లో సోమవారం పెద్దపల్లి నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గడ్డం వంశీ మోటార్ సైకిల్ తయారు చేసే కంపెనీ ఏర్పాటు చేసి తక్కువ కాలంలోనే ఐదువేల మోటార్ సైకిల్ తయారు చేసే విక్రయించి ఘనత సాధించారన్నారు. పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిత్వని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎంతోమంది ఆశించారని అయితే అధిష్టానం నిర్ణయం మేరకు వంశీ అభ్యర్థిత్వాన్ని బలపరిచివంశీ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.కాక మనవడు మాత్రమే కాదు యువకుడు.. యువతకు దిక్సూచిగా నిలబడతాడన్నారు.

కల్లిబొల్లి మాటలతో కాకుండా పని చేసి చుపెడతాడని, స్థానిక ఎమ్మెల్యే కు చేదోడు వాదోడుగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

తనకున్న పరిజ్ఞానం తో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు.రాహుల్ గాంధీ చెప్పిన 5 గ్యారంటిలను హామీ ఇచ్చారు అందులో ముఖ్యమైంది రైతులకు సంభందించి అంశం స్వామినాథన్ కమిషన్ సిపరసులనామలు చేస్తాం.. ఎమ్మెస్ పిని అమలు చేస్తాం.. రైతులకు ఉపయోగపడే అంశాలను పరిగణనలోకి తీసుకునటం తెలిపారు. తమ సమస్యల సాధన కోసం దేశ రాజధాని ఢిల్లీలో రైతులు దీక్ష చేపడితే కేంద్ర ప్రభుత్వం అన్చివేత కారణంగా దీక్ష చేస్తే 72 మంది చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల నుండి ఉద్యమం తీవ్రతరం కావడంతో బిజెపి తెచ్చిన చట్టాలను వెనక్కి తీసుకున్న పరిస్థితి గుర్తు చేశారు.

ఇప్పటికీ బిజెపి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, మన జిల్లాలో రైతుల పక్షాన మాజీ మంత్రి పెద్దపల్లి టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఈశ్వర్ దీక్ష చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు.

ధాన్యం కొనుగోళ్లలో చేసిన మోసం చేసి దీక్షలు చేయడం దారుణమని దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు.

పంటలు ఎండిపోకుండా ఎస్సారెస్పీ ద్వారా నీళ్ళు తీసుకొచ్చాం అని గుర్తు చేశారు.ఉద్యోగ నియామకాల్లో బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, 10 ఏళ్ల పాలనలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం 7 లక్షల మందికి మాత్రమే ఇవ్వడం సిగ్గుచేటు ఉన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే30 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ప్రతి సంవత్సరం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం.. యువతకు కచ్చితమైన నిర్ణయంతో యువతకు ఉద్యోగాలు కల్పించడం, మహిళలకు ఉద్యోగులకు వేతనాలు పెంచేందుకు కృషి చేస్తామనారు.దేశ వ్యాప్తంగా కులఘనన చేపడుతున్నాం

బలహీన వృగలకు న్యాయం చేయాలని చేస్తున్నాం

కార్మికులకు కనీస వేతనాల్లో మార్పులు తీసుకురావాలని కోరారు.చదువుకున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఓపెన్ చేశామని , 200 మంది విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారని రాబోవు కాలంలో పెద్దపల్లితో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యోగ కల్పన కోసం కృషి చేస్తామన్నారు.

పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి కృషి

వాహనాల రద్దీ పెరుగుతున్న కారణంగా పెద్దపల్లి సుల్తానాబాద్ పట్టణాల్లో రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. త్వరలోనే పెద్దపల్లి సుల్తానాబాద్ పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరిట మోసం జరగకుండా చూస్తామని మిల్లర్లు ఉదాసీనంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవ హెచ్చరించారు.బిజెపి 6 గ్యారంటిలపై విమర్శ చేస్తున్నా వారికిఆర్టీసీ, కరెంట్,గ్యాస్ సిలెండర్ లు వస్తా లేవా ఆలోచించాలన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, రామగుండం ధర్మపురి చెన్నూరు మంచిర్యాల శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గడ్డం వివేకానంద ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -15 అక్షరం న్యూస్

నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎంట్రెన్స్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు.

నామినేషన్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ కృష్ణ, ఎస్.ఐ, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, పోలీసు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గనుల వాటర్ ద్వారా త్రాగునీటి సరఫరాకు గల అవకాశాలను పరిశీలించాలి

.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -15 అక్షరం న్యూస్

సింగరేణి గనుల వాటర్ ద్వారా జిల్లాలో త్రాగునీరు సరఫరా చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ్ శ్రీ తో కలిసి సింగరేణి బొగ్గు గనుల నుంచి పంప్ చేస్తున్న నీటిని త్రాగునీరుగా మలిచి సరఫరా చేసేందుకు గల అవకాశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఆర్జీ 1, ఆర్జి 2 , ఆర్జి 3 గనుల నుంచి ప్రతి రోజూ దాదాపు 132 ఎం.ఎల్.డి నీరు పంపింగ్ చేస్తున్నామని, వీటిలో సింగరేణి అవసరాలకు వినియోగించుకున్న తరువాత దాదాపు 100 ఎం.ఎల్.డి నీటిని వ్యవసాయ నిమిత్తం విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సింగరేణి ఆర్జి 1 నుంచి నీరు విడుదలయ్యే ఎర్ర చెరువు, నల్ల చెరువు, ఆర్జి 2 నుంచి నీరు విడుదలయ్యే జల్లారం వాగు, ఆర్జి 3 నుంచి నీరు విడుదలయ్యే బోక్కల వాగు నుంచి నీటిని త్రాగునీటి సరఫరా కు మళ్లించేందుకు గల అవకాశాలపై ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సింగరేణి బొగ్గు గనుల నుంచి వచ్చే నీటిని ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి ప్రస్తుతం అందుబాటులో ఉన్న పైప్ లైన్ వ్యవస్థను వినియోగించుకుంటూ రామగుండం పట్టణం, పరిసర గ్రామాలకు త్రాగు నీటి సరఫరా చేసే అంశంపై సాధ్యాసాధ్యాలు గురించి ప్రతిపాదనలు రెండు, మూడు రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా జి.శ్రీను, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 17న దొడ్డు గుట్టపై రాములోరి కళ్యాణం

**ముస్తాబవుతున్న దేవుని లొద్ది**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్15: మండలకేంద్రంలోని దొడ్డు గుట్టపై వెలిసిన అతి పురాతమైన శ్రీ అయోధ్య రామ స్వామి దేవస్థానంలో ఈ నెల 17న మధ్యాహ్నం 12:00లకు సీతారామస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరుగు తాయని దేవాలయ శాశ్వత ప్రధాన ధర్మకర్తలైన శ్రీ పాశం నిరంజన్ శర్మ శ్రీ పాశం దయాకర్ శర్మ, శ్రీ పాశం రాజేంద్రప్రసాద్ శర్మ తెలిపారు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కళ్యాణం తిలకించి స్వామి వారి కృప కటాక్షాలు పొందాలని విజ్ఞప్తి చేసారు, కాగా కళ్యాణానికి దేవుని లొద్ది ప్రాంతం గ్రామస్తులు సహకారంతో అంగరంగ వైభవంగా ముస్తాబవుతుంది

## బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 15 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన కన్నాల రమేష్ పంక్రీటైట్స్ అనే వ్యాధితో గత నెల రోజులుగా హైదరబాద్ లోని హాస్పిటలో చికిత్స పొందుతుండగా విషయం గురించి తెలుసుకున్న గ్రామానికి చెందిన రేండ్ల శారద కుమార స్వామి స్వయంగా హాస్పిటల్ లో ఉన్న రమేష్ ని పరామర్శించి తనవంతు సాయంగా కన్నాల రమేష్ సతీమణి కి 20,000 రూపాయలు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థికసహాయం అందజేశారు.

## రంగుల కలతో ఉపాధి వేట ప్రపంచ కళా దినోత్సవం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 15(అక్షరం న్యూస్)

మదిలో భావాలకు కుంచే తో రంగులు అద్ది అందమైన6 రూపం ఇచ్చేదే కళ క్షణాల్లో మనిషిని నిలబెట్టి చిత్రాన్ని గీసే కళాకారులకు ఈ రాష్ట్రంలో కొదవలేదు తెలంగాణలో అలాంటి కళాకారులకు ఉపాధి కరువై కళాకారులు వీధిన పడే పరిస్థితి ఎదురైంది ఎందుకంటేమార్కెట్లో కొత్తగా వచ్చిన ఫ్లెక్సీ ప్రింటింగ్ మిషన్లతో బ్యానర్లు తయారు చేస్తున్నారు. టెక్నాలజీ ఎంత పెరిగితే చేతిరాత అంత తగ్గుతూ వచ్చింది కుంచె పట్టే కళాకారులకు ఉపాధి కరువైంది ఆర్థిక ఇబ్బందులతో సతమత మయ్యే చిత్ర కళాకారులను ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ఫ్లెక్సీ బ్యానర్లు కాకుండా వాల్ పెయింటింగ్ కు అవకాశం ఇచ్చినట్లయితే చిత్ర కళాకారులకు ఉపాధి దొరుకుతుందని చిత్ర కళాకారులు ఆశిస్తున్నారు. ఫ్లెక్సీ బ్యానర్ల ద్వారా పర్యావరణనికి ముప్పే తప్ప ఉపయోగం లేకుండా పోయింది.. నూతన ప్రభుత్వంలో ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చిత్ర కళాకారులకు సంక్షేమ పథకాల ద్వారా వాల్ పెయింటింగ్ చిత్ర కళాకారులకు ఉపాధి చూపుతారని జిల్లాలో ఉన్న చిత్ర కళాకారులు కోరుకుంటున్నారు.

## ఏఐటియుసి లో చేరిన క్యాబు డ్రైవర్లు




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 15 అక్షరం ప్రతినిధి**

గచ్చిబౌలి నుండి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నడిచే క్యాబు డ్రైవర్లు, ఓనర్లు ఏఐటియుసి లో చేరారు. ఈ కార్యక్రమం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ అధ్యక్షన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పానుగంటి పర్వతాలు కార్మికులకు ఏఐటీయూసీ కండువాలు కప్పి కార్మికులను ఏఐటీయూసీలో చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి చందు యాదవ్ శేర్లింగంపల్లి ఏఐటీయూసీ నాయకుడు కాసిం, ఏఐటీయూసీలో చేరిన క్యాబ్ డ్రైవర్ల యూనియన్ నాయకులు జైపాల్ రెడ్డి, రాజు, గోవింద్, బాబు, మన్నన్, వినోద్ లతోపాటు 30 మంది కార్మికులు చేరారు.

# అవినీతి ఎస్ ఎస్ సి ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలి

- **తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా**
- **ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసిన ఆసుపత్రి కార్మికులకు అందని వేతనాలు.**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 15(అక్షరం న్యూస్)

నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య భద్రత సంరక్షణ పర్యవేక్షణ నిర్వహణ చూసే ఎస్ ఎస్ సి ఏజెన్సీ కాంట్రాక్టర్ ఆగడాలకు అక్రమాలకు అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆసుపత్రి కార్మికుల వేతనాల్లో భారీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎస్ ఎస్ సి ఏజెన్సీని తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికుల సమావేశం జరిగింది.జీవో నంబర్ 68 ప్రకారం వేతనాలు చెల్లించాలని పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రఘు కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.నరసింహ మాట్లాడుతూ:-ఎస్ ఎస్ సి ఏజెన్సీ కాంట్రాక్టర్ జీవో నెంబర్ 68 తుంగలో తొక్కి ఇష్టానుసారంగా 2017 నుండి పదివేల రెండు వందల రూపాయలకు గాను కేవలం 7600 చెల్లిస్తూ భారీ అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. లేబర్ యాక్టివ్ ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి వీడిఏ పాయింట్లు కలుపుకొని వేతనాల అందించాలని కానీ ఏడు సంవత్సరాలుగా ఒక్క రూపాయ కూడా జీతం పెంచకుండా తీవ్రమైన అన్యాయంకి గురి చేశారని అన్నారు. 2023 మార్చి వీడిఏ పాయింట్లతో పోలిస్తే ఆసుపత్రి కార్మికులకు 13,524 రూపాయల వేతనం అవుతుందని ఇందులో 1624 పిఎఫ్ 101 ఈ ఎస్ ఐ కటింగ్ పోను 11,800 సగటు వేతనంగా చెల్లించాల్సి ఉందని అన్నారు. ఇవి ఏవి అమలు చేయకుండ తప్పుడు పద్ధతుల్లో బిల్లులు ఖాళీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్న కార్మికుల సంక్షేమం దృష్ట్యా మార్చి నెల వరకు వేతనాల బడ్జెట్లను విడుదల చేసిన పెండింగ్ వేతనాలు చెల్లించకుండా ఉగాది రంజాన్ లాంటి పర్వదినాలలో కూడా ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికులను పస్తులు ఉంచారని మండిపడ్డారు. పారదర్శకత లేని ఎస్ఎస్సి ఏజెన్సీ కాంట్రాక్టర్ ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ టెండర్లు పూర్తికాకుండా దొడ్డి దారిన కోర్టులో కేసు వేసి కార్మికులకు కొత్త వేతనాలు అందకుండా పొట్టగొడుతున్నారని అన్నారు. 356 పడకలకు సంబంధించిన జనరల్ ఆసుపత్రిలో దాదాపు 150 మంది పని చేయాలని కానీ కోర్టు కేసు పేరుతో టెండర్లు పూర్తి చేయకుండా 2017లో ఉన్న 36 మంది కార్మికులతోనే ఆసుపత్రిని శుభ్రత చేయిస్తూ అదనపు పని భారం మోపుతున్నారని దీనితో కార్మికులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. కనుక ఎస్ఎస్సి ఏజెన్సీ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి కార్మికులకు జీవో నెంబర్ 68 ప్రకారం పూర్తిస్థాయి వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, ఆస్పత్రి కార్మికులు బాలకిష్టమ్మ రాధ మన్నెమ్మ, గౌరమ్మ, నాగమణి, రంజాన్ బి,రేణుక,పిరమ్మ, మహేశ్వరి,మనెమ్మ,యాదగిరి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తా.. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**పద్మశాలి సంఘం నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



జ్యోతి నగర్ ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక మార్కండేయ కాలనీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్లో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ 8వ కాలనీ అధ్యక్షుడు, పద్మశాలీ జిల్లా సేవా సంఘం ఉపాధ్యక్షుడు గుండెటి రాజేష్ అద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పద్మశాలీ సేవా సంఘం, పోపా, మహిళా సంఘం, యువజన సంఘం ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.– కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండారు రాయమల్లు, బూర్ల దామోదర్ తో పాటు టిడిపి, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అనుమా రాజమల్లు, గుండేటి శంకర్, సిరిమల్ల జయరాములు, సిరిపురం మాణిక్యం, తాటికొండ రవీందర్, కానుగంటి నారాయణ, కన్నం ప్రభాకర్ లతో పాటు 200 మంది సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ పద్మశాలీ సేవా సంఘం అభివృద్ధి కోసం చూస్తానని, సేవా సంఘం పంక్షన్ హాల్ పూర్తి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో పద్మశాలీ వ్యాపారస్తుల కోసం వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా అందిస్తానన్నారు. సోడాలు, పచ్చళ్ళు సంఘం వారి జీవనోపాధి కోసం పథకాలు, ఇండ్లు లేని వారికీ గృహాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సేవా అధ్యక్ష, కార్యదర్శులు బందారి రాజమల్లు, బూర్ల దామోదర్, పోపా వడ్డేపల్లి దినేష్ , మహిళా సంఘం మాటేటి మౌనిక, యువజన సంఘం మాటేటి సతీష్, వేణు, సంఘం, కాంగ్రెస్ నాయకులు వెంగల బాపు, దాసరి ఉమ, సాంబమూర్తి, కాంగ్రెస్ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, నాయకులు పాతిపల్లి ఎల్లయ్య, ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్ అనుమా సత్యనారాయణ, అదెపు రవి, దేవేనపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన కొత్తగూడెం సగర సంఘం



శేరిలింగంపల్లి ఏప్రిల్ 15 అక్షరం ప్రతినిధి భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవానికి భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు 9వ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సగర సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంగళ హారతులతో మహిళలు బ్రహ్మరథం పట్టారు.జిల్లా అధ్యక్షులు కొడిపాక మల్లేశం సగర ఆధ్వర్యంలో వందలాది మంది సగరులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికి కొత్తగూడెం పట్టణంలో పాదయాత్రను కొనసాగించారు.జైశ్రీరామ్.. జై భగీరథ.. జై సగర.. సగరుల ఐక్యత వర్ధిల్లాలి.. అనే నినాదాలతో మార్మోగించారు.

ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరాముని వారసులుగా తాము భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను ప్రతి ఏటా సమర్పించే ఆనవాయితీని ఈ సంవత్సరం ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రారంభ సంవత్సరం కావడంతో భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రను కొనసాగిస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో ఇక ప్రతి ఏటా సగరులం భద్రాచలం కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను, వడిబియ్యం అందజేయగున్నామని తెలిపారు. 17వ తేదీన జరగనున్న కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో సగరులు సీతారామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా సగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి సగర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ సగర, సగర సంఘం సీనియర్ నాయకులు కృష్ణ సగర, గుంటి మల్లేష్ సగర, రమణయ్య సగర, కనుగుల లక్ష్మీనారాయణ సగర, స్వరూప సగర, రాధిక సగర తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన చిలువేరు స్వామి

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 15 అక్షరం న్యూస్:

భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ లేబర్ ఆఫీసర్ శ్యాముల్ జాన్,మరియు అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీసర్ కోల ప్రసాద్, లను సోమవారం నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.తద్వారా స్వామి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లానన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బైరి శంకర్ కోశాధికారి ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.



## చలివేంద్రాలను సందర్శించిన బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ :** గత ఇరవై ఏళ్లుగా వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేసి అందరి దాహార్తి తీరుస్తున్న చలివేంద్రం నిర్వాహకుడు గోనె యాదగిరిని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అభినందించారు. సోమవారం కమిషనర్ బి.శరత్ చంద్ర బండ్లగూడ ఎక్స్ రోడ్ లో గత 20 సంవత్సరాలుగా చలివేంద్రంను ఏర్పాటు చేస్తూ పాదచారులకు, వాహనదారులకు దప్పిక తీరుస్తున్న చలివేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వేసవిలో సేద తీరేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. తీవ్ర ఎండల సమయంలో అధిక మొత్తంలో తాగునీటిని స్వీకరించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

## బండి సంజయ్ ని మరోసారి పార్టీలకు అతీతంగా దీవించి ఆశీర్వదించండి

- బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం



**కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 15(అక్షరం న్యూస్):** అభివృద్ధి మాంత్రికుడు దేశ రక్షకుడు నరేంద్ర మోదీ నిత్యం ప్రజాసమస్యలపై ఉద్యమించే పోరాట యోధుడు హిందు సామ్రాట్ బండి సంజయ్ ని మరోసారి పార్టీలకు అతీతంగా దీవించి ఆశీర్వదించాలని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం విజ్ఞప్తి చేశారు.ఢిల్లీలో ప్రధానిగా మోదీ ఉండాలంటే కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కి ఓటువేసి దీవించాలని కోహెడ మండల కేంద్రంలో ఘర్ ఘర్ బిజెపి ప్రోగ్రాం కురుమ వాడ నుండి మసీదు వరకు కోహెడ గ్రామశాఖ బిజెపి శ్రేణులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశంతో పాటుగా, మండల ఇంఛార్జి ఏనుగుల సందీప్, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, కొండబత్తిని సతీష్, రామంచ రామచంద్రరెడ్డి,పెర్యాల సాగర్ రావు, ముంజ సాగర్, మాటేటి వేణు, ఉత్తునూరు శ్రీకాంత్, బండ సుమన్, సింగిరెడ్డి పవన్ రెడ్డి, జాలిగం అనిల్, గోగికారి సతీష్, ఉన్నారు.

## బీసీలపై కాంగ్రెస్ నేత మోహన్‌రెడ్డి వ్యాఖ్యలకు ఖండన

- రంగారెడ్డి జిల్లా బీసీ సంగం అధ్యక్షులు వాల్దాస్ చంద్రశేఖర్ గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ :** బీసీ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నేత మోహన్ రెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ కమిషనర్ చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బీసీ సంగం అధ్యక్షులు వాల్దాస్ చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బీసీల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ లో బీసీ అభ్యర్థి ని గెలిపించుకునే దమ్ము తమకుందని, ఒక్క బీసీ ఓటు లేకుండా గెలిచే సత్తా మీకుందా అంటూ మోహన్ రెడ్డికి సవాల్ విసరారు. ఇప్పటికైనా వెకిలి మాటలతో ఇతర కులాలని, మతాలని కించపరచడం మానుకొని అందరినీ కలుపుకొని పని చేయడం నేర్చుకోవాలన్నారు. మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోని పక్షం లో బీసీలంతా వచ్చి గాంధీ భవన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## ఇన్సూరెన్స్- క్లెయిమ్ పేపర్లు అందచేత



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-15(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం గన్నేవానిపల్లే గ్రామ పంచయతీ పరిధిలో, నిమ్మవాని పలే గ్రామానికి చెందిన నిమ్మల ప్రభాకర్ ,గత నెల రోజుల క్రితం కరెంట్ షాక్ తో మృతి చెందాడు మృతునికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడటం తో అతని భార్య కు, బీ ఆర్ ఎస్ పార్టీ తరఫున రెండు లక్షల ఇన్సూరెన్స్ మంజూరు కోసం పేపర్స్ ను, క్లైమ్ చేయించారు, ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు ,బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్పలపల్లి మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య ,గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటకు శ్రీకాంత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ రావు మాట్లాడుతూ భారతదేశంలో కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకునే పార్టీ ఒక బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు.

## భీమరి దేవయ్య కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా / ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ ఏప్రిల్ 15:** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భీమరి దేవయ్య కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తన ఇంటి కి వెళ్లి పరామర్శించారు. ఆదివారం ఉదయం దేవయ్య తాటిచెట్టు ఎక్కి తాటి ముంజలు కోస్తుండగా ప్రమాదవశాత్తూ జారీ కింద పడిపోయాడు, ఈ సంఘటనలో దేవయ్య అక్కడికక్కడే మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి , వడ్నాల ఆంజనేయులు, జజ్జరి దేవేందర్, అబ్బనవేని భీమయ్య , ఆంజనేయులు, దండు శ్రీనివాస్ లు వారి ఇంటి కి వెళ్లి దేవయ్య మృతి బాద కరమని ప్రగాఢ సంతాపం తెలిపారు ,అతని భార్య దేవవ్వను కుమారులు రాజు బాబులను పరామర్శించారు.

# సరైన నాయకున్ని ఎన్నుకోవడానికి ఓటు హక్కు గొప్ప సదవకాశం






- స్వీప్ నోడల్ ఆఫీసర్ శరత్‌చంద్ర

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ :** సరైన నాయకున్ని ఎన్నుకోవడానికి ఓటు హక్కు అనేది ఓ గొప్ప సదవకాశమని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం లార్డ్స్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడంతో పాటు వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటియువత ఓటు వేయడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ కల్పించిన హక్కు అని, ఆ హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. యువత తలుచుకుంటే తమ ఓటు అనే ఆయుధంతో సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ శశి కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ విషాద్, క్యాంపస్ ఇంచార్జి ఆంజనేయులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం





- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు,02 ఆటో,05 కార్ లు స్వాధీనం

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట /ఏప్రిల్15 (అక్షరం న్యూస్):** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,ఆదేశాల మేరకు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మన్నపేట గ్రామంలో ఈరోజు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మట్లాడుతు... ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.పట్టణ,గ్రామంలో,కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని,నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను,గంజాయి వంటి మత్తు పదార్థాలను పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలల చే విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 32 ద్విచక్ర వాహనాలు,02 ఆటో లు ,05 కార్ లు సీజ్ చేయడం జరిగిందని ,సబంధించిన వాహన దారులకు సరైన పాత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చు అన్నారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్,మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు.ఒక లీటర్ గుడుంబా,40 లీటర్ల వాష్ అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన కోమణి పై కేసు నమోదు చేసి గుడుంబా, వాష్ సీజ్ చేయడం జరిగింది.

గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు.

గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని,భద్రతా పరమైన అంశాల లో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమా%శీ% తరుచుగా నిర్వహిస్తామని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా,గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.(ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్ గౌడ్ ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగలు ,డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలి









- మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ :** యువత క్రీడలపై చిన్నప్పటి నుంచే చదువుతో సమానంగా దృష్టి సారించాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ రేఖాయాదగిరి అన్నారు. సోమవారం వట్టినాగులపల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5 వ క్రికెట్ టోర్నమెంట్ లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి మాట్లాడుతూ మున్సిపాలిటీలో యువత క్రీడలపై ఆసక్తి కలిగి ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. క్రీడల్లో రాణించే వారికి తన నుంచి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ క్రీడల్లో అమీన్పూర్ కు చెందిన క్రికెట్ ప్లేయర్స్ గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నాగేష్ యాదవ్, విష్ణువర్ధన్,మైలారం ప్రదీప్ కుమార్, బక్కని సాయి, మహేందర్, ప్రభాకర్, ఎం రవీందర్, ఎం ప్రేమ్, యూత్ ప్రెసిడెంట్ విక్రం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి వంశీ గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు పనిచేయాలి

- కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం...
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 15 అక్షరం న్యూస్:** పట్టణ కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారి గెలుపు కోసం గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి నాయకుల, కార్యకర్తల, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకుల సన్నాహక సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ.దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు పాల్గొని పెద్దపల్లి పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా గడ్డం వంశీ గారిని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పని చేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది.. తదుపరి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ (%దీ=కా%), పెద్దపల్లి %ూూజూ% చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ %ూూజూ% చైర్మన్ చదువు రామ్ చంద్రారెడ్డి తదితరులకు, కండువాలు కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయిన వంశీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అలాగే రైతుల పంటల ఎండుతున్నాయని బి.అర్.ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సమాజం కాదని అలాగే వర్షాకాలం అయిపోయిన తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కొత్త బిచ్చగాళ్ల లాగా బి.అర్.ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని హెద్దవజేశారు. రైతుల పంటను చివరి గింజ వరకు ఎలాంటి తరగు లేకుండా కొంటాం అని ఈ బి.ఆర్.ఎస్ పార్టీ వారు సహజ వనరులను అమ్ముకొని దోచుకున్నారు, అధికారంలో ఉన్నపుడు ఎం చేశారు మీరు అని అన్నారు, మానేరు వాగు నుండి ఇసుకను గొంతులో ప్రాణం ఉండంగ అసరమైతే ఎమ్మెల్యే పదవులను వదులుకుంటాం తప్ప ఇసుకను తీయనివ్వం అని అన్నారు. ఎవరికి తలవాంఛనును,ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉంటా అని. పత్తిపాక రిజర్వాయర్ కట్టి ఈ ప్రాంత చివరి ఆయకట్టు వరకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు గౌరవ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ గారు మరియు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో దాత సహాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు






**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-15(అక్షరం న్యూస్):** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో గ్రామ రక్షణ లో భాగంగా సీసీ కెమరాలు ఉపకరిస్తాయి.గ్రామంలో సీసీ సమరలను ఏర్పటు చేస్తామని గ్రామస్తులు అడిగిన వెంటనే గ్రామానికి సీసీ కెమెరాల ను అందించి తన కన్న ఊరు పై ఔన్నత్యాన్ని చాటుకున్నాడు దయనంద్ వివరాల్లోకెళ్తే ... ముస్తాబాద్ మండలము కొండాపూర్ గ్రామ నికి చెందిన సామాజీక కార్యకర్త నాగేల్లి దేవానంద్ ముంబైలో స్థిరపడ్డారు. ఈ క్రమంలో కన్నా ఊరు కోసం గ్రామ రక్షణ నేరాల నియంత్రన కోసం ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి సూచనల మేరకు గ్రామంలో సీసీ కెమరాల ఏర్పాటు కోసం గ్రామస్తుల తరుపున గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బొందుడుల దేవిరెడ్డి సమాచారన్ని దేవానంద్ కు తెలపడంతో స్పందించిన దేవానంద్ 50 వేల విలువగల నాలుగు సీసీ కెమరాల ఏర్పాటుకు ముందుకొచ్చి తన ప్రేమ ను చాటుకుకున్నారు. కెమరాలను దయనంద్, గ్రామస్థులు కలిసి ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మరింత దగ్గరై సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయని తెలిపారు. బాధితులకు న్యాయం చేయడానికి మరియు అమాయకులను విద్రోహ శక్తుల నుండి రక్షించడానికి సీసీ కెమెరాలు బాగా ఉపయోగపడతాయని విద్యావంతులు గ్రామస్తులకు వివరించారు. గతంలో కొండాపూర్ గ్రామంలో మంచినీటి సమస్య, తీర్చడం తో పాటు పాఠశాలలో మౌళిక వసతుల ఏర్పటుకు సహకరించారని,వీటితో పాటు దేవాలయ నిర్మాణానికి నిధులు అందించారని తెలిపారు గ్రామానికి వచ్చిన దేవానంద్ ను గ్రామస్థులు శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు సామాజిక కార్యకర్త అయిన నాగెల్లి దేవానందుకు రుణపడి ఉంటామని కొండాపూర్ గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌పై వచ్చిన ఆరోపణలపై మోడల్ స్కూల్లో తనిఖీ చేసిన ఎంఈఓ





**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 15(అక్షరం న్యూస్):** ఇటీవల మోడల్ స్కూల్ పై వచ్చిన ఆరోపణలు పై స్పందిస్తూ జిల్లా విద్యాధికారి మాధవి ఆదేశాలతో సోమవారం మోడల్ స్కూల్లో తనిఖీ నిర్వహించారు. ఓదెల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య బృందం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు మోడల్ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు లేవని మోడల్ స్కూల్లో పలు అంశాలపై ఇటీవల వచ్చిన ఆరోపణపై జిల్లా విద్యాధికారి మాధవి ఆదేశాల మేరకు సోమవారం ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య బృందం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో నిజానిజాల తీరుపై విచారణ చేపట్టారు, ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వాడుతున్న టాయిలెట్లను పరిశీలించి అదేవిధంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు అందులో కొన్ని వాస్తవాలకు దగ్గరగా ఉండగా,మిగత ఆరోపణల విధంగానే ఉన్నాయని ఆకస్మిక తనిఖీలో వెల్లడైంది తనకి చేసిన తాలూకా పూర్తి నివేదిక కాపీని జిల్లా విద్యాధికారి మాధవి కి సమర్పిస్తామని ఎంఈఓ రాజయ్య తెలిపారు ఈ విధమైన చర్యల మూలంగానైనా విద్యార్థులకు వాస్తవాల లోపాలను తెలుపుతూ పాఠశాలలో మెరుగైన వసతుల కల్పనకు శ్రీకారం చుట్టేలా ప్రభుత్వ%శీ% ఆదేశాలు ఉంటాయని పిల్లల తల్లిదండ్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, నోటల్ ఆఫీసర్ వై రమేష్, కాంప్లెక్స్ హెచ్ఎంలు వి పద్మ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు..

**ఖమ్మం/ తల్లాడ సత్తుపల్లి ఏప్రిల్ 14 ( అక్షరంన్యూస్):** నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఆదివారం సత్తుపల్లిలో చిన్నారుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, దళిత సంక్షేమ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏజెన్సీ ప్రాంతగౌడయువజన సంఘం అధ్యక్షుడుకంటే కేశవ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నత కోసం రాజ్యాంగాన్ని రచించి హక్కులు కల్పించారని గుర్తు చేశారు. ఆ మహనీయుడు అందించిన ఫలాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మేలు పొందాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ద్వారానే అన్ని వ్యవస్థలు నడుస్తున్నాయని తెలిపారు. అనంతరం దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు గంధం బోస్ పూలమాలలు వేసి విద్యార్థులకు స్వీట్లు పంచారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.



# ప్రయాణికులకు సౌకర్యాలు కల్పిస్తున్న డిపో మేనేజర్

**మద్నూర్ /ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** పిట్లం బస్టాండు లో మారమ్మతులు పనులు కొనసాగడం తో ప్రయాణికులు బస్టాండ్ ప్రాంతం లో కూర్చోవడానికి సౌకర్యాలు లేకపోవడం తో ప్రయాణికులు ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది . బాన్సువాడ బస్సు డిపో మేనేజర్ సరిత దేవి పిట్లం బస్టాండ్ లో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు రెండు తాత్కాలిక నీడనిచ్చే షెడ్డును కట్టిపించి వాటిలో ప్రయాణికులకు కూర్చోవడానికి కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం రోజున స్వయంగా పిట్లం బస్టాండ్ లో ఉన్నటువంటి సమస్యలను స్థానిక కంట్రోలర్ సాయన్న ద్వారా తెలుసుకొని బస్టాండ్ ప్రాంతాన్ని అక్కడ జరుగుతున్నటువంటి పనులను స్వయంగా పర్శిలించి కాంట్రాక్టర్లను పనులు నాణ్యత మరియు తొందరగా నిర్మాణాలు చేపట్టి ప్రయాణికులకు సౌకర్యం కలుగే విధంగా పనులు పూర్తి చేయాలనీ కోరారు. బస్టాండ్ పై కప్పు పిచ్చులు ఉడటం అది శితాలవ్యవస్తాకు కు చేరడం తో బస్టాండ్ పై కప్పు పూర్తిగా తొలగించి నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది. పిట్లం బస్టాండ్ లో నిత్యం ప్రయాణికులు అధికంగా ఉండటం తో నీడ లేక కూర్చోవడానికి ప్రయాణికులకు కుర్చీలు లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది . బస్టాండ్ మరమ్మత్తులు నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ప్రయాణికులు, వృద్దులకు సౌకర్యాలు కలుగే విధంగా డిపో మేనేజర్ సరిత దేవి ప్రయాణికులకు ఎండల నుండి తాత్కాలిక ఉపషామానం కలుగే విధంగా గ్రీన్ కవర్ల సహకారం తో రెండు షెడ్డులు ఏర్పాటు చేసి వాటిలో ప్రయాణికులు కూర్చునే విధంగా సౌకర్యాలు కల్పించడం జరిగింది. పిట్లం బస్టాండ్ లో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడం తో పలువురు ప్రయాణికులు సంతోష వ్యక్త పరుస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఎండాకాలం కావడం తో ఇటు వడ దెబ్బలు తగలకుండా అటు ప్రయాణికులకు ఎండ ఉండి ఉపషామానం పొందటానికి రెండు సూరయిలు ఏర్పాటు చేసి చల్లటి నీటిని ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరిగింది. అదే విధంగా ఆర్. యం. జాన్ రెడ్డి, డి. ఈ. శ్రీకాంత్ కూడా పిట్లం బస్టాండు లో జరుగుతున్న పనులను కూడా పర్శిలించడం జరిగింది.




# ఆల్మాస్ పూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఉండి చోరి







**- హొటల్ లో చోరీ**

**- 20 వేల నగద్ , సిగరేట్లు థమ్ సఫ్ బాటీళ్ల అపహారణ**

రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట / ఎల్లారెడ్డిపేట ఎప్రిల్ 15: ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి లో, హొటల్ లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చోరి కి పాల్పాడ్డారు. శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి డోర్ తాళాలను గుర్తు తెలియని దొంగలు పగులగొట్టి లోనికి ప్రవేశించి హుండి తాళాలు పగులగొట్టి దొంగిలించుకపోయారు,

అనంతరం ప్రక్కనే ఉన్న కందునూరి సంతోష్ హొటల్ షటర్ తాళాలు పగులగొట్టి లోపలికి వెళ్ళి కౌంటర్ నుంచి 20 వేల నగదు ను విక్రయించదానికి తెచ్చుకున్న 10 వేల రూపాయల విలువైన సిగరేట్ ప్యాకెట్లు , థమ్ సఫ్ బాటీళ్ళ ను దొంగలు చోరికి పాల్పడ్డారని హొటల్ యజమాని సంతోష్ తెలిపారు. ఈ మేరకు పోలీసులకు పిర్యాదు చేశారు. అనంతరం సంఘటన స్థలాన్ని పోలీసులు. పరిశీలించి వెళ్ళారు. సంఘటన స్థలానికి ను క్లూస్ టీం తో తనిఖీలు నిర్వహించరు.

## పినపాక కోదండ రామాలయంలో చలువ పందిల్లు ఏర్పాటు ..





**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి పర్వదిన వేడుకల్లో భాగంగా సోమవారం ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా సీతమ్మ అమ్మవారిని పెళ్లికూతురుగా అలంకరించారు. అదేవిధంగా ఆలయం ఎదుట చలవ పందిల్లు ఏర్పాటు చేశారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## బీజేపీ ఎన్నికల ప్రచారం ప్రారంభం





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-15(అక్షరం న్యూస్):** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ దూకుడు పెంచుతోంది. దేశంలో మూడో విడత పార్లమెంట్ ఎన్నికల కోసం ఈ నెల 18న ఈసీ నోటిఫికేషన్ జారీ చేయనున్న విషయం తెలిసిందే. ఈ నోటిఫికేషన్ వెలువడేలోగా రాష్ట్రంలో తొలివిడత 'ఓటర్స్ ఔట్ రీచ్'పూర్తిచేయాలని పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమం కింద ఈ నెల 14 నుంచి 'ఇంటింటికీ బీజేపీ'పేరిట ఓటర్లను వారి ఇళ్ల వద్దే పార్టీ కార్యకర్తలు వెళ్లి ఓటు కోసం ప్రచారం మొదలు పెట్టారు. ఈ క్రమంలో ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో బీజేపీ జిల్లా కార్యాలయ సహాయ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇంటీ ఇంటికి బీజేపీ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. కరీంనగర్ బీజేపీ అభ్యర్థి గా బరిలో ఉన్న బండి సంజయ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటి తలుపు తట్టి, ఆ కుటుంబ సభ్యులను కలుసుకుని ఈసారి బీజేపీకి ఓటేయాలని కోరుతున్నామని. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ అభ్యర్థిస్తున్నామని తెలిపారు వీరితో ఉరడి రాజు,పిట్ల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-15(అక్షరం న్యూస్):** సోమవారం హైదరాబాద్ లో బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు.పలు అంశాలపై కేటీఆర్ తో చర్చించినట్లు తెలిపారు. కలిసినవారిలో చిప్పలపల్లి మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య , బీ ఆర్ ఎస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు గన్నేవారి పల్లి బీ ఆర్ ఎస్,గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటుకు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు .

## కోకాపేట్‌లో రెచ్చిపోయిన దోపిడి దొంగలు

**- ఆటోకోసం వేచి ఉన్న వ్యక్తిని**

**- ఆటోలోకెక్కించుకొని దాడి, రూ.4.5 వేల నగదు దోచుకున్న దుండగులు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ :** కోకాపేట లో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఆటో కోసం వేచి చూస్తున్న వ్యక్తి పై దాడికి తెగబడి అతని వద్ద నుంచి రూ.4.5 వేల నగదును తీసుకొని ఆటోలోంచి తోసేశారు. వివరాల ప్రకారం.. కోకాపేట్‌కు చెందిన ఓ వ్యక్తి కోకాపేట్‌లో ఆటో కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో వ్యక్తిని ఆటో లో ఎక్కించుకొని దాడి చేశారు. బాధితుడి జేబులో ఉన్న 4.5 వేల నగదు తీసుకొని ఆటోలో నుంచి తోసేశారు. గాయాలకు గురైన బాధితుడు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నృత్య అధ్యాపకులకు ఆహ్వానం....!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 15 (అక్షరం న్యూస్):** ఈనెల 29న ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భమున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నృత్య అధ్యాపకులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమమును ఏర్పాటు చేయనైనది. వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య ప్రధాన కార్యాలయం బద్దిపోచమ్మ వీధి వేములవాడ నందు తేదీ:- 28-4-2024 ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేయనైనది. జిల్లాలోని నృత్య అధ్యాపకులు తేదీ:-25-4-2024 సాయంత్రం వరకు మీ యొక్క పూర్తి వివరాలతో పాటు ప్రెస్ కటింగ్ లను ఒక పాస్పోర్టు సైజు ఫోటోతో జత చేసి వాట్సాప్ ద్వారా లేక నేరుగా ప్రధాన కార్యాలయం వేములవాడ నందు అందజేయగలరని కోరుచున్నాము. ప్రతి మండలం నుండి ఎంపిక చేయబడును మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి 9290093676, సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు 900691494,సమాఖ్య అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ 7382851822, ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య 924745170, సేవాసంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ 9390161396,సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్ 9885382275 లకు వాట్సాప్ ద్వారా పంపించగలరని కోరుచున్నాము.

## నూతన కారును ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి దేవస్థానం ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి నూతన కారును కొనుగోలు చేశారు. సోమవారం తల్లాడలోని శివాలయములో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కారును సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కారులో కొద్దిసేపు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ ఉన్నారు.

# నా జీవితం తెరిచిన పుస్తకం..

- సంపాదించిన దానిలో కొంత నా ప్రజలకు పెట్టుకున్నా..
- రాజకీయలకతీతంగా పని చేసి, అభివృద్ధి చేశా..
- జిల్లాకు రూ.8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులు తీసుకొచ్చా...
- ప్రతి పనిలో నామ భాగస్వామ్యం ఉంది...
- కష్టపడి పైకి వచ్చా.. మళ్లీ గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా..
- ఖమ్మం బ్యాంక్ కాలనీలోని శ్రీ వెంకట సాయి అపార్ట్మెంట్ లో మోతారపు సుధాకర్ నేతృత్వంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్):** నా జీవితం తెరిచిన పుస్తకం.. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పైకి వచ్చా..రెండు సార్లు ఆశీర్వదించి , పార్లమెంట్ కు పంపారు.. నన్ను కన్న తల్లిదండ్రుల మాదిరి ఖమ్మం జిల్లా ప్రజలకు ఏ కష్టమొచ్చినా ముందుండి చూసుకుంటున్నాను...జిల్లా అభివృద్ధికి ఎంతో చేశాను .రాజకీయకతీతంగా ప్రజల గొంతుకై పని చేస్తూ, పార్లమెంట్ లో గళం ఎత్తానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలోని శ్రీ వెంకట సాయి అపార్ట్మెంట్ లో మోతారపుసుధాకర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో నామ ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. రాజకీయాలకు రాకముందు నుంచే తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ట్రస్ట్ పెట్టి పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తాను సంపాదించిన దానిలో కొంత తన జిల్లా ప్రజలకు పెట్టుకుంటున్నానని, ఇందులో ఎంతో ఆత్మ సంతృప్తిగా ఉందని అన్నారు. పార్టీలకతీతంగా గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తే , మరింత అభివృద్ధి కి శ్రామిస్తానని పేర్కొన్నారు.1986 -87 లో జిల్లాలో మొట్టమొదటి గ్రానైట్ ఫ్యాక్టరీ పెట్టి,జిల్లా అభివృద్ధికి, యువతకు ఉపాధి కల్పించానని , 1997 నుంచి కేసీఆర్ ప్రభుత్వం వచ్చేంత వరకు జిల్లా ప్రజలకు నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా ట్యా%శీ%కర్ల తో మంచినీటిని సరఫరా చేసి, ప్రజల దాహార్తిని తీర్చానని పేర్కొన్నారు. జిల్లాలో 8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకురావడం జరిగిందని, ఇందుకోసం కేంద్ర మంత్రులకు, ఉన్నతాధికారులకు వేలాది లెటర్లు రాయడంతో పాటు పార్లమెంట్ సాక్షిగా గొంతెత్తి మాట్లాడి, కొట్లాడానని చెప్పారు. ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ పేదల మనిషి అని, కష్ట పడి పైకి వచ్చి,ఆయనది మచ్చలేని జీవితం అన్నారు. ఎంపీ గా తెలంగాణ ప్రయోజనాల కోసం అలుపురెగని పోరాటం చేశారని అన్నారు.ప్రజల అవసరాలు తెలిసిన వ్యక్తిని మళ్లీ గెలిపించుకుంటే జిల్లా ప్రజల ప్రయోజనాలు నెరవేరుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నామ ను అపార్ట్మెంట్ వసూలు శాలువా తో ఘనంగా సన్మానించారు.



మోతారపు సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు తాళ్ళూరి జీవన్, పార్టీ రఘునాధపాలెం మండలం అధ్యక్షులు వీరూ నాయక్, కార్పొరేటర్ మోతారపు శ్రావణి, మోరరంపూడి ప్రసాద్, వెంకటాచారి, చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి, కృష్ణ ప్రసాద్ ,అపార్ట్మెంట్ వాసులు,స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొడ్డా నాగేశ్వరరావు ఇంటికెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి, మాట్లాడారు.

**నూతన వధూవరులకు నామ దీవెనలు..**

ఈ సందర్భంగా సప్తపది ఫంక్షన్ హాలులో కురుకుంట హరికృష్ణ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**పలువురికి నామ పరామర్శ..**







ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు బ్యాంక్ కాలనీలో అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండవ వెంకట సుబ్బారావు ని పరామర్శించారు. అనంతరం వీడియోస్ కాలనీలో కనకమేడల గోపాలకృష్ణ ఇంటికి వెళ్లి ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోపాలకృష్ణ ని కూడా నామ నాగేశ్వరరావు పరామర్శించారు. ఆయన తో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్):** ఓటరుగా నమోదుకు సోమవారం చివరి ఆకాశమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. 31 మార్చి, 2006 లోగా పుట్టిన వారంతా ఓటరుగా నమోదుకు అర్హులని, నమోదుకు ఫారం-6 ద్వారా వయస్సు ధ్రువీకరణ పత్రంతో పాటు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జాతపరచి దగ్గరలోని బిఎల్ఓ కు అందజేయడం లేదా వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లోను దరఖాస్తు చేయవచ్చని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో పేరు లేనివారు, అన్ని అర్హతలు ఉన్న, ఇప్పటివరకు నమోదు చేసుకొని వారంతా ఫారం-6 ద్వారానే దరఖాస్తు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం కొత్తగట్టు జాతీయ రహదారిపై లోకసభ ఎన్నికల నేపథ్యంలో కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ బలగాలతో వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రూ.50వేల కన్నా ఎక్కువ డబ్బుతో ప్రయాణం చేస్తే తగిన ఆధారాలు చూపించాలని లేనియెడల డబ్బును సీజ్ చేస్తామన్నారు.లోకసభ ఎన్నికల నేపథ్యంలో డబ్బులు,మద్యం తో పట్టుబడితే కేసు నమోదు చేసి,శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు.

## శివరామకృష్ణ భజన మండలి మాజీ అధ్యక్షుడు కాటం లింగారెడ్డి మృతి



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ కాటం లింగారెడ్డి హైదరాబాదులో ఆదివారం ఉదయం ఏడు గంటలకు అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు 30 సంవత్సరాలుగా భజన మండలికి మరియు సాంస్కృతిక కళాకారులకు ఎనలేని సేవలు అందించారు. ఇంతటి మహోన్నత హృదయుడు కాటం లింగారెడ్డి ఈరోజు మా మధ్య లేకపోవడం శివరామ కృష్ణ భజన మండలి సభ్యులకు మరియు మా గ్రామ ప్రజలు,కళాకారులకు ఎంతో తీరని లోటు భజన మండలికి వాయిద్య కళాకారుడుగా మేకప్ మెయిన్ గా మరియు ఎలక్ట్రిషన్ గా మా అందరికీ మార్గదర్శకుడిగా మరియు గ్రామంలో అందరికీ ఆప్తుడుగా మంచికి మారుపేరుగా నిలిచిన మనిషి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు జడ్పిటిసి మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు అంతిమయాత్రలో గ్రామ ప్రముఖులు గ్రామ ప్రజలు మరియు ఆయన తోటి కళాకారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు,

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్15 (అక్షరం న్యూస్ ):** మండలంలోని తాడికల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1997-98 లో పదవ తరగతి చదివిన బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఖాదర గూడెంలోని అరవింద ఫామ్ హౌస్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరినొకరు సుదీర్ఘ సమయం తర్వాత కలుసుకోవడంతో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాలను పంచుకున్నారు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులంతా కలిసి జ్ఞాపికలతో సన్మానించారు.ఈ సందర్భంగా గురువులు, కాసు ఐలయ్య, శ్యాంసుందర్, కాళిదాస్ ,రమేష్ బాబు, రామ్ రెడ్డి, కుమారస్వామి మాట్లాడుతూ పాఠశాలలు చదివిన జ్ఞాపకాలు ఎప్పుడు గుర్తుండిపోతాయని తల్లిదండ్రులు గౌరవించాలని వృద్ధాశ్రమలో వారిని చేర్పించకూడదని చివరి వరకు తల్లిదండ్రులను ప్రేమ తో చూడాలని సూచించారు.పాఠశాల ప్రతి ఒక్కరికి గుడి,బడి లాంటిదని పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాల ఎప్పుడు గుర్తుండిపోతాయని తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు నెమరు వేసుకున్నారు.అనంతరం ఆట పాటలతో స్టెప్పులు వేసి ఆనందాలను పంచుకున్నారు.



# ధాన్యంకు రు.500 బోనస్, కనీస మద్దతు ధర కల్పించాలి

**- కల్వకుంట్ల గోపాల్ రావు**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ఏప్రిల్-15(అక్షరం న్యూస్):** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా రైతులు పండించిన పంటకు రూపాయలు 500 తో పాటు ధాన్యం కు కనీస మద్దతు ధర కల్పించాలని మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీ ఆర్ ఎస్ శ్రేణులు ఏర్పటు చేసిన పాత్రికేయుల సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రె స్ మూడు నెలల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతున్నదని విమర్శించారు. 'రైతుల పంటలు ఎండుతున్నయ్.. సరి గా కరెంటు రావడం లేదు. రూ.2లక్షల రుణమా ఫీ లేదు. ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. కాంగ్రె స్ పాలన అంటేనే కరువులు, కష్టాలు అని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు' అని అన్నారు.కాంగ్రెస్ నాలుగు నెలల అసమర్థ పాలన వల్లే రైతులు అనేక కష్టాలు పడుతున్నారని రైతులు పండించిన ధాన్యానికి రూ. 500 బోనస్ దేవుడెరుగు..కానీ కనీసం ధాన్యం కు మద్దతు ధర కూడా లభించడం లేదన్నారు ఈఅసమర్థ కాంగ్రెస్స్ పాలనలో క్వింటాలుకు రూ. 700 వరకు రైతులు నష్టపోతున్నారని అన్నారు. వరి ధాన్యం కోసం కల్లల కడా కొత్త బార్దన్ ఉండగా పాత బర్దన్ వేయడం తో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని వెంటనే రైతులు పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్.. తో పాటు... కనీస మద్దతు ధర ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి బీ ఆర్ ఎస్,పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహారెడ్డి ,యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాళ్ల రాజు గుండవేని సతీష్ , బీ ఆర్ ఎస్వీ మండల అధ్యక్షుడు ఎండి నవాజ్, కంచం నర్సింలు, బీ ఆర్ ఎస్వీ యూత్ ప్రశాంత్ గుణశేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం





**- ఉదయం గరుడసేవ, సాయంత్రం రథోత్సవం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా / ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్ / ఎప్రిల్ 15 :** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. సోమవారం ఉదయం గరుడసేవ స్థాపిత పూజ మూల మంత్ర హావనం నవగ్రహా హావనం భలిహారణం పూర్ణాహుతి సాయంత్రం రథోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు బుగ్గ వాసు శర్మ ఆధ్వర్యంలో బుగ్గ కృష్ణమూర్తి శర్మ , బుగ్గ శ్రీ నివాస్ శర్మ. బి నరహారి శర్మ , బి ఆంజనేయ శర్మ , బి శ్రీనివాస్ శర్మ లు కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ గౌస్ బాయి, పందిర్ల లింగం గౌడ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి , వంగ గిరిధర్ రెడ్డి, గూడ విజయ్ రెడ్డి ,మాజీ జెడ్ పి టి సి సభ్యులు ఏలూరి రాజయ్య , గుండాడి రాంరెడ్డి , గుర్రపు రాములు , బండారి బాల్ రెడ్డి ,గంట బుచ్చాగౌడు , వడ్నాల ఆంజనేయులు ,గోగూరి శ్రీనివాస్ రెడ్డి, నారాగౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షులు ముద్ర కోల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పాశం సరోజన దేవా రెడ్డి , ఉప సర్పంచ్ దేవయ్య , బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కొండ రమేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, జబ్బర్ , బిఆర్ ఎస్ పార్టీ యూత్ లీడర్ రాజిరెడ్డి బిజెపి నాయకులు గణేష్ , లు వివిధ పార్టీల నాయకులు గొల్లపల్లి గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. గ్రామ పురవీధుల్లో సాయంత్రం రథోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిర్ల సుధాకర్ సుజాత దంపతులు ఈ కళ్యాణోత్సవం లో పాల్గొన్న భక్త కోటికి అన్నప్రసాదం వితరణ చేశారు. అనంతరం ఆలయంలో శివరాం కృష్ణ భక్త మండలి చే భక్తి పాటలు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు

**- అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించి ఆశీర్వదించినట్టే**
**పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల ను గెలిపించి రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రిగా చేయాలే**
**- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**
**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ / ఎల్లారెడ్డిపేట ఎప్రిల్ 16:** బిజెపి , బీఆర్ఎస్ పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఆశీర్వదించినట్టే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 రోజుల్లో ఇస్తానన్న ఆర్ గ్యారంటీలు అమలు చేసి చూపాడన్నారు, ప్రజలను మోసం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కింద న్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని బధనాం చేస్తూ బిజెపి నాయకులు పంచి పెడుతున్న కరపత్రాలలో నిజం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కాలంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసిందన్నారు, బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత ఆయనకు గాని బిజెపి పార్టీకి గాని లేదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీ పంచి పెడుతున్న కర పత్రాల్లో నిజం లేదని తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని మహాలక్ష్మి కింద మహిళలకు పెన్షన్ రైతులకు బోనస్ 500 రూపాయలు , రెండు లక్షల ఋణ మాఫీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఇవ్వలేకపోతున్నామని ఆయన గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం బ్యాంకు ఖాతాలు తెరువుమని చెప్పి ఇప్పటివరకు ఒక పైసా వేయకుండా ప్రజలను మోసం చేసిందని ప్రతి యేటా యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన బిజెపి పార్టీని రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అవినీతి ఆక్రమాలకు పాల్పాడిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించాలనీ ఇప్పటికే ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిల్ల లింగం గౌడ్, వంగ గిరిధర్ రెడ్డి , కొత్తపల్లి దేవయ్య , గుండాడి రామ్ రెడ్డి, గుర్రపు రాములు , బండారి బాల్ రెడ్డి , గంట బుచ్చాగౌడ్ , మద్దుల శ్రీపాల్ రెడ్డి మాలోత్ రామచంద్రం. నాయక్, పొన్నాల మల్లారెడ్డి. కంకనాల శ్రీ నివాస్, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 18 నుండి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం

– జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్





**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 15( అక్షరంన్యూస్):** ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి, నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 26న అదే ఛాంబర్ లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 29 వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏ లో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. అభ్యర్థి కి రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని రకాల అనుమతుల కొరకు సువిధ సింగిల్ విండో ద్వారా దరఖాస్తులు చేయాలని, దరఖాస్తు 48 గంటల ముందస్తుగా చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిఓ సత్యనారాయణ, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఎస్పీ పార్టీ ప్రతినిధి బి. బాలరాజు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి వై. విక్రం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులను పంపిణీ చేసిన కలెక్టర్ గౌతమ్..

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే 26 ఫిబ్రవరి నుండి 1 మార్చి వరకు చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ తయారీ, స్లోగన్ రైటింగ్ తదితరాల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోస్టర్ తయారీ విభాగంలో ఖమ్మం జిల్లా వరంగల్ క్రాస్ రోడ్ లోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని సఫురా, రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందారు. ఇట్టి బహుమతికి సంబంధించి సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సఫురా కి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డిఇఓ సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.




# బీఆర్ఎస్ పార్టీకి షాక్...!?





- కాంగ్రేస్ లో చేరిన కేసీఆర్ సన్నిహితుడు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- 1000 మంది మద్దతుదారులతో చేరిక

**మెదక్ బ్యూరో, నర్సాపూర్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్ ):** గాంధీ భవన్ లో ఏఐసీసీ జాతీయ కార్యదర్శి ,తెలంగాణ సహాయ ఇంచార్జ్ రోహిత్ చౌదరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే ,చిలుముల మదన్ రెడ్డి ఆయనతో పాటు నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వెయ్యి మంది బి .ఆర్ .ఎస్ కు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు ,గ్రామ మండల స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ,రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంత రావు , మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ,నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు ,డి.సి .సి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ ,సుహాసిని రెడ్డి ,యువ నాయకులు శేషసాయి రెడ్డి పాల్గొన్నారు ,చిలుముల విక్రమ్ రెడ్డి గారు పాల్గొన్నారు .ఈ కార్యక్రమం మీడియా కోఆర్డినేషన్ అజయ్ మారుతీ రావు ,సందీప్ రెడ్డి నిర్వహించారు .







## రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

– జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌రావు

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్య కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలం గణేశునిపాడు, కల్లూరు మండలం చౌడారం గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కేంద్రాలకు తెచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాల వద్ద కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, నీడ కొరకు షామియానలు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కల్లూరు మండలం పేరువంచ గ్రామం వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని, ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెక్ పోస్ట్ అధికారులకు అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## తాండ్ర వినోదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

– భాజపా జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ నేడు తల్లాడ మండలంలో పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దానికోసం అన్నారు గూడెంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఖమ్మం జిల్లా భాజాపా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గంలో అభ్యర్థి తాండ్ర వినోద రావు విస్తృత స్థాయి ప్రచారం ఉంటుందని ప్రధమంగా తల్లాడ మండలంలోని మల్లారం గ్రామంలో ప్రారంభించి అక్కడ నుండి బాలంపేట అన్నారుగూడెం బిల్లుపాడు వెంగన్నపేట గ్రామాల నుండి కల్లూరు మండలంలో ప్రవేశిస్తారని ఈ మండలంలో ఈ గ్రామాలలో కార్యకర్తలు అందరూ కూడా వినోద్ రావు పర్యటన విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశం అభివృద్ధి దశలో పయనిస్తుందని ఈ పయనం ఇంకా కొనసాగాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోడీ సైనికుడైన తాండ్ర వినోద్ రావుని గెలిపించి పార్లమెంటులో మన ఖమ్మం వానిని వినిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రజలందరూ కూడా భాజపా వైపు మొగ్గు చూపు తున్నారని తెలిపారు భాజపాకు అందరూ అన్ని వర్గాల ప్రజలు మద్దతిస్తున్నారని అన్నారు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/వైరా ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్):** హైదరాబాదులోని క్యూ న్యూస్ కార్యాలయంలో తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు చర్చించారు. రాష్ట్రంలో, ఖమ్మం జిల్లాలో తాజా రాజకీయాలపై అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మంచి మనసు చాటుకున్న నవాజ్..

– పుట్టినరోజు సందర్భంగా పేద పిల్లలకు ఆహారం అందచేత




**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-15(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండల టి ఆర్ ఎస్వీ మండల అధ్యక్షుడు ఎండి నవాజ్ తన జన్మదినం సందర్భంగా పేద పిల్లలకి ఆహారం అందచేసి తన ఉదార స్వభావము చాటుకున్నాడు. ఈ సందర్భంగా నవాజ్ మాట్లాడుతూ మాజీ మంత్రి,బీఆర్ ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు స్ఫూర్తి తో గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా తన వంతుగా తగం ఫౌండేషన్ సహకారంతో ఒక్క పూట ఆహారం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. పిల్లలు నవాజ్ ఆయురారోగ్యాలతో జీవించాలని పిల్లలు కోరుకున్నారు. హంగు ఆర్భాటాలకు పోకుండా పేద పిల్లల కు ఆహారం అందచిన నవాజ్ కు నెట్టింట్లో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అనంతరంముస్తాబాద్ మండల కేంద్రం లో నవాజ్ జన్మదినం సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి బీ ఆర్ ఎస్,పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి ,యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు నల్ల నర్సయ్య ,గుండవేని సతీష్ ,పల్లె సత్యం గౌడ్, కంచం నర్సింలు,సోషల్ మీడియా వారియర్ నాని,బీ ఆర్ ఎస్వీ యూత్ ప్రశాంత్ గుణశేఖర్,భాను నవీన్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ కేసు నమోదు చేసిన ఎస్ఐ



**శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం మొలంగూర్ వైన్స్ నుండి మద్యం కొనుగోలు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. కన్నాపూర్ గ్రామానికి చెందిన పోలు శ్రీకాంత్ బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు. మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో అక్రమంగా మద్యం తరలిస్తుండగా శ్రీకాంత్ ను కేశవపట్నం పోలీసులు పట్టుకున్నారు. మద్యం విలువ రూ. 13090/- పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609